website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం




బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఒరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-

మార్చి 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-









మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు




మయూర్
టాయ్‌క్లీన్
టాయిలెట్ క్లీనర్‌తోపాటు
45-00 రూ॥ల
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం


Website : www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595, 9912417906
అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం
రి.నెం. 49/11
శ్రీ బాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం దగ్గర,
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥
భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో,
శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.
మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన
శాశ్వత అన్నదానము ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.
మన సత్రంలో గోశాల వున్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు. చెల్లించవలయును.
అపర కర్మ కార్యక్రమాలు : తద్దినం / ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు.
ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.
త్రిపురాంతక క్షేత్రంలో ఉపనయన వివాహం, శ్రీమంతం, నామకరణం వంటి శుభకార్యాల
నిమిత్తం వినియోగించుటకు " శ్రీ బాల త్రిపుర సుందరి కళ్యాణ సదన్ " అను పేరుతో
సత్ర ఆవరణలో నిర్మించబడింది. సకల వసతులు గల రూములు కలవు.
భోజన సదుపాయాలు ఏర్పాటు చేయబడింది. అవసరమైన వారు ఒక వారం రోజులు
ముందుగా రిజర్వు చేసుకొనగలరు.
అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 /
IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595, 9912417906
ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.

యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004


# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


**సంపుటి : 14 (9) మార్చి 2017 సంచిక : 12**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్ధిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| హేమలంబ ఉగాది సంవత్సర ఫలితాలు | : 6 |
| వార్తలు | : 7,8,9,10 |
| కరెంట్ టాపిక్స్ | : 11 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు-3 | : 12,13, |
| భద్రాద్రి రామచంద్రుని లీల వివరణ తెలుపగలరూ మహాశయా! | : 14 |
| **ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం-రామచిలుక నేర్పిన పాఠం | : 15,16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| సంకల్పము-స్ధలకాలాదులు -శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు | : 19,20 |
| **ధారావాహికం:** వికాసమంత్రాలు-3 | : 21 |
| **ధారావాహికం:** ధర్మసందేహాలకు సమాధానాలు- శ్రీఅన్నదానం | : 22 |
| మహాశివరాత్రి విరాళాల వివరాలు | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు పంచవటి -శ్రీలక్కరాజు | : 24 |
| **ధారావాహికం:** జ్యోతిర్మార్గదర్శిని | : 25 |
| : ఏకనాధుని వృత్తాంతం | : 26,27 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస -శ్రీకప్పగంస్తుల | : 28 |
| **ధారావాహికం:** మహిళాపేజి: | : 29 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-శ్రీకృష్ణలీలలు | : 32 |
| **ధారావాహికం:** పధయజ్ఞం-3 | : 33 |
| మార్చి రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| వివాహ సమాచారం | : 37 |
| ఉపనయనాలు,వివాహ పరిచయవేదికల సమాచారం | : 38 |


పాఠకులకు నూతన ఉగాది శుభాకాంక్షలు!


email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: **8985748012.**

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: **9441674418.**

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:**9292659347,8816276614.**

శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: **08592-237035.**

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:**9247332807,08647-231580.**

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:**7702632655.**

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: **8019979039.**

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: **9959147854.**

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: **9849434509/7396560574.**

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:**9246865655.**

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:**8978328266.**

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:**8096875111.**

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:**9440324181.**

***గమనిక:*** **ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కుట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే **ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్9966250595కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.**

- సంపాదకులు.

# యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ **ఆన్‌లైన్** సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ.యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయ వచ్చు. అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం** జమచేసింది ***మాసెల్:9966250595/9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు **పోస్టాఫీసులో 0.50** పైసల **కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి.** ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

## DECLARATION

**Statement about ownership and other Partuculars about YEGNOPAVEETHAM (According to Form IV Rule 8, circulated by Register of Newspapers for India.)**

| | |
|---|---|
| 1. Place of Publication | : MARKAPUR-523316, Prakasam Dist., A.P |
| 2. Periodicity of Publication | : Monthly |
| 3. Printer's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | :5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 4. Publisher's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 5. Editor's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 6. Name & Address of the Individuals who own the news or shareholder holding more than 1% of the capital | :5/51, Sivalayam Street MARKAPUR-523316 Prakasam dist., |


I, ORUGANTI MALLIK, hereby declare that the particulars given abover are true to the best of my knowledge and belief.

Sd.
ORUGANTI MALLIK

Date: 28-02-2017 Signature of the Publisher.

**కొందరు విధిని నమ్ముతారు,మరికొందరు అదృష్టాన్ని నమ్ముతారు.ఆత్మవిశ్వాసాన్ని నమ్మేవారు తక్కువ.అదేదురదృష్టకరం.**

గాయత్రి యంత్రం





## సంపాదకీయం

# వారసత్వ అర్చకానికి తొలగిన కంచె ఇక అర్చకుని జీవితాన ఆనందాలు!

**వా**రసత్వ అర్చకానికి సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునిచ్చినా,వారికి సర్వీసు రూల్సును తయారుచేయకపోవడంతో **"ఎక్కడవేసిన గొంగళి అక్కడే"**అన్నట్లుగానే ఉండిపోయింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా నియమితులైన **ఐ.వై.ఆర్.కృష్ణారావు** ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధచూపడంతో ఇన్నాళ్ళకి ఈ జటిలమైన సమస్య పరిష్కారం కావడం జరిగింది.దీనివల్ల సుమారు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 15వేల దేవాలయాల అర్చకులు లబ్ది పొందే అవకాశం ఏర్పడింది.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా కృష్ణారావు నియమితులు కావడంవల్లే (ఒక ఐ.ఏ.యస్) ఇది సాధ్యమయ్యిందనే చెప్పాలి. ఆయనగాక మరెవరైనా అయితే ఈ సమస్య సమస్యగానే అపరిష్కృతంగా ఉండేది. ఇది అర్చకులు చేసుకున్న అదృష్టంగా భావించవచ్చు.

ఆలయాలలో తాత,ముత్తాత,తండ్రుల నుండి సక్రమించిన ఆచారంగా భావిస్తూ, జీతభత్యాలు,ఆదాయ వ్యయాలతో సంబంధం లేకుండా ఆయా దేవాలయాలకే అంకితమైన వారు అనేమంది అర్చకులు ఇప్పటికీ ఉన్నారు. తమ సంతానం ఇతర ఉద్యోగాలకు వెళ్ళిపోయినా వారు మాత్రం ఆ దేవుడిన నమ్ముకుని గ్రామీణప్రాంతంలోనే ఉంటూ అర్చకత్వం చేస్తున్న అనేకులకు ఆ భగవంతుడు కల్పించిన గొప్పవరం ఇది.

ఐదు అక్షల లోపు ఆదాయం ఉన్న ఆలయాల పూర్తిబాధ్యతను ఆ అర్చకులకు అప్పగించం వల్ల దేవాదాయఅధికార్ల ప్రమేయం,అలాగే దేవాదాయ ట్రస్టీల ప్రమేయం లేకుండా చేయడం వల్ల ఆ దేవస్ధాన అభివృద్ధి బాధ్యత ఆ అర్చకుడిపై ఉంటుంది, స్వతహాగా ఆయనకు ఉం డే భక్తిశ్రద్ధలతో ఆలయ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది.శిధిలావస్ధలోవుండి జీర్ణోద్ధరణకు నోచుకోని దేవాలయాలను అభివృద్ధిచేయడం ప్రభుత్వ బాధ్యత.దేవాదాయశాఖకు ఆదాయం కాస్త కనిపించగానే ఆ దేవాలయాన్ని తమ పరిధిలోకి తీసుకొని ఆంక్షలు విధిస్తూ, దేవాలయం అభివృద్ధికి విఘూదం కల్పిస్తున్నారు. దీన్ని విడనాడాలి.దేవాలయాలు రాజకీయ ప్రమేయం లేకుండా ఆధ్యాత్మిక చింతన కలిగిన వారినే పాలకవర్గ మండలిలో నియమించేలా చర్యలు తీసుకోవాలి.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు



# హేమలంబ నామ ఉగాది సంవత్సర విశేషాలు!

**ఉగాది సంవత్సరం: హేమలంబ నామ సంవత్సరం**

*హేమలంబినిభూపాలా: పరస్పరవిరోధిన: ।*
*ప్రజాపిడాత్వనర్థస్యాత్ తథాపి సుఖినోజనా: ॥*
*అన్య: హేమలంబినిభీతిస్స్వార్మధ్య సస్యార్ఘవృష్టిభి:।*
*భ్రాంతభూపతి సంక్షోభఖండవృష్ట్యల్ప వారిభి:॥*
*అనావృష్టిర్మహావాయుర్నరా విషమకారిణ:।*
*శాకాశినోహిరణ్యంచత్యరితం హేమలంబిని॥*

**భావం:**-హేమలంబ సంవత్సరమందు రాజులు పరస్పర శత్రుత్వాలతో నుందురు.అధికధరలు ప్రజాపీడ యున్నను సుఖముగా నుందురు.మధ్యమవృష్టి, మధ్యమపంట,భయములు,ఖండవృష్టి,రాజులకు సంక్షోములు,స్వల్పజలములు కల్గును.అనావృష్టి పెనుగాలులు,శాకాహారం,బంగారములకు హాని కల్గును.

**ఉగాదిరోజు నుండి ప్రతిరోజూ (సంవత్సరం పాటు) నిత్యపూజ చేయునపుడు ఆవాహనం చేయవలసిన శ్లోకం:-**

*ఆదిత్య తేజసాం స్థానం హేమలమ్బి కృతత్మాక్షీయమ్ ॥*
*సప్త సప్త పమారూఢం జగతాం నేత్ర మాశ్రయే॥*
*ఓం భూ: హేమలమ్బి సంవత్సర దేవతా "ఆదిత్య" మా వాహయామి.*

## సంవత్సర ఫలితములు

ఈ సంవత్సరము రాజు-బుధుడు,మంత్రి-శుక్రుడు,సైనాధిపతి,ఆరాఘధిపతి,మేఘాధిపతి-గురుడు, పూర్వ సస్యాధిపతి- చంద్రుడు.అపర సస్యాధిపతి-శని,రఆధిపతి-కుజుడు,నీరసాధిపతిఇ-రవి,పగటి యందార్ర్ద ప్రదేశముచే సస్యనాశనం.రాత్రి సమయమున రవి మేషరాశి ప్రవేశముచే సస్యాభివృద్ధి పాడిపంటల సమృద్ధి,పశుపాలకుడు బలరాముడగుటచే సస్యానుకూల వర్షములు,పాడిపంటల మమృద్ధి,గోష్ఠాగార ప్రాపకుడు.గోష్ఠాద్భహిష్కర్త శ్రీకృష్ణుడైనందున పాడిపంటలు సమృద్ధి,పశువృద్ధి, ప్రజలు రోగవర్జితులై సుఖింతురు.మూడు తూముల వర్షం-అందు 8 భాగములు సముద్రమందు, 9భాగములు పర్వతముయందును,3భాగములు భూమియందును వర్షించును.16వీసముల పంట ఫలించును. పూర్వాపర సస్యములు,నల్లని ధాన్యము,నల్లని భూములు బాగుగా ఫషలించును.జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమా ప్రాంతము తొలకరి వర్షములు కురియును.

**కర్తరీ నిర్ణయము:**-01-05-2017 వైశాఖ శుద్ధ నవమి గురువారము సా॥ 5.10ని. లకు డొల్లుకర్తిరి ప్రవేశము.

11-05-2017 వైశాఖ బహుళ పాడ్యమి గురువారం ప॥ 2.59 ని॥లకు నిజకర్తరీ ప్రారంభం

28-05-2017 జ్యేష్ఠ శుద్ధ చతుర్థి ఆదివారం రాత్రి 12.05ని.లకు కర్తరీ త్యాగము.

**మౌఢ్య నిర్ణయం:**- 30-03-2017 హేమలంబి నామ సం॥ర చైత్ర శుద్ధ తదియ గురువారము ప్రాగుదిత శుక్రమౌఢ్య త్యాగము.

12-10-2017 ఆశ్వయుజ బహుళ అష్టమి గురువారము పశ్చాదస్తమిత గురుమౌఢ్య ప్రారంభం.

09-11-2017 కార్తీక బహుళ సప్తమి గురువారము ప్రాగుదిత గురుమౌఢ్య త్యాగము.

28-11-2017 మార్గశిర శుక్ల దశమి మంగళవారము ప్రాగస్తమిత శుక్రమౌఢ్యమి ప్రారంభం

19-02-2018 మాఘ బహుళ పంచమి సోమవారము పశ్చాదుదిత శుక్రమౌఢ్య త్యాగము.

**కావేరీ పుష్కరములు:**-12-09-2017శ్రీహేమలంబి నామ సంవత్సర భాద్రపద బహుళ సప్తమి మంగళవారము ఉదయం. 6.51ని.లకు బృహస్పతి తులారాశి ప్రవేశముతో శ్రీకావేరీ నదికి పుష్కరములు ప్రారంభ మగును.కావేరీ నది కర్ణాటకలో తలకావేరి, కోడగులో జన్మించి దక్షిణ ప్రాగ్దిశలో ప్రవహించి కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రములలో తిరుచురాపల్లి,శ్రీరంగపట్నం, శ్రీరంగం, కుంభకోణం,తంజావూరు,తిరువైయూరు మొదలగు పుణ్యక్షేత్రముల మీదుగా ప్రవహించును. 12-9-2017 మంగళవారం నుండి 23-09-2017 శనివారం ఈ పన్నెండు దినములలో కావేరీ నదిలో సంకల్ప పూర్వకముగా స్నానమాచరించి జపతర్పణ పిండప్రదానములు చేయుట ముఖ్యము.

**పాక్షిక చంద్రగ్రహణం:**-7-8-2017 శ్రావణ పూర్ణిమ సోమవారం రాత్రి పాక్షిక చంద్రగ్రహణం.స్పర్శకాలం.రాత్రి గం॥10.52,గ్రహణ మధ్యకాలం రాత్రి గం॥ 11.50,మోక్షకాలం-రాత్రి. 12.48,ఆద్యంత పుణ్యకాలం గం॥ 1.56.

**సంపూర్ణ చంద్రగ్రహణం:**- 31-1-2018 బుధవారం మాఘ పూర్ణిమ గ్రస్తోదయ సంపూర్ణ చంద్రగ్రహణం (రాహుగ్రస్తం),స్పర్శకాలం. సాయంత్రం.గం॥ 5.18, అయితే చంద్రోదయం అనంతరమే గ్రహణం కనిపించును.సాయంత్రం. గం॥5.33ని.ల నుండి గ్రహణ చంద్రబింబ దర్శనం నిమీలన కాలం సాయంత్రం గం॥ 6.21,గ్రహణ మధ్యకాలం రాత్రి, గం॥ 6.59,ఉన్మీలస కాలం రాత్రి గం॥ 7.37, మోక్ష కాలం. రాత్రి, గం॥ 8.41,ఆద్యంత పుణ్యకాలం.గం॥ 2.48,


# ఐ.వై.ఆర్.కృష్ణారావు కృషితో అర్చకత్వ సర్వీసు రూల్సు రూపకల్పన

వార్తలు





అమరావతి: ఫిబ్రవరి16: దశాబ్దకాలంగా పెండింగ్‌లోవున్న వారసత్వ అర్చకత్వంపై రాష్ట్ర ప్రభుత్వం సర్వీసు రూల్స్ రూపొందించింది. చిన్న ఆలయాల్లోని అర్చకులకు మేలు చేసేలా,ఆ ఆలయాల్లో వెలుగులు నింపేలా కీలక నిర్ణయం తీసుకున్నది. ఏ.పి.దేవాదాయ ధార్మిక అర్చకుల అర్హతలు 2017 చట్టానికి సర్వీసు నిబంధనలు తీసుకొస్తూ దేవాదాయ శాఖ ఫిబ్రవరి 16న ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసింది. 1987లో మిరాశీవ్యవస్థ రద్దయిన తరువాత చిన్న ఆలయాలకు కష్టాలు మొదలయ్యాయి. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు 1987లో వారసత్వ అర్చకత్వంపై చట్టం రూపొందించారు. దాని అమలుకోసం 2007లో ఆ చట్టానికి సవరణ చేశారు. కానీ ఇప్పటివరకు దానికి సర్వీసు రూల్సు రూపొందించలేదు. దీనివల్ల చట్టం ఉన్నప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. **ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐ.వైఆర్.కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం దీనిపై దృష్టిపెట్టారు.సర్వీసు రూల్సు రూపకల్పనకు కృషిచేశారు. రూ.5లక్షల లోపు ఆదాయం వున్న చిన్న చిన్న ఆలయాలు 15వేలకు పైగా ఉన్నాయి. వారసత్వ అర్చకత్వంపై సరైన నిబంధనలు,ఆదాయం లేకపోవడంతో చిన్న ఆలయాలు ఇక్కట్లలో పడ్డాయి. అర్చకుని పదవీవిరమణ తర్వాత గుడిలో ఎవరు పూజలు చేయాలి? ఆలయ భూముల సాగు ఎలా అన్నదానిపై ఇప్పటి వరకూ స్పష్టత లేదు. తాజా సర్వీసు నిబంధనలతో ఆయా అంశాలపై అర్చకులకు స్పష్టమైన హక్కులు వస్తాయి. చట్టంలోని 35(3),35(4),ప్రకారం క్రింద ఆలయానికి ఉన్న కేడర్ స్ట్రెంథ్ కొనసాగుతుంది. తక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లోని అర్చకులు వారసత్వ అర్చక పథకం పరిధిలోకి వస్తారు.** 1966 చట్టంలోని 17వ నిబంధన ప్రకారం అర్చకత్వంలో కొనసాగుతున్న అర్చకుల కుటుంబ సభ్యులను ఈ పథకం క్రింద గుర్తిస్తారు.**తాజా నిబంధనల ప్రకారం వారసత్వ అర్చకులకు వయసు ఆధారిత రిటైర్మెంటు ఉండదు. అర్చకత్వం చేసేందుకు శారీరకంగా,ధృఢంగా ఉన్నంతకాలం అర్చకత్వంలో కొనసాగవచ్చు. రిటైర్ అయ్యే సమయంలో తన వారసుడ్ని నియమించవచ్చు. దానిని కమీషనర్ పరిశీలిస్తారు. సూచించేవ్యక్తి అదే కులానికి సంబంధించినవారై ఉండాలి. అలాగే వివాహం చట్టప్రకారం ఉండడం తోపాటు, సప్తవ్యసనాలకు దూరంగా ఉండాలి.16సంవత్సరాలు నిండిన వారసత్వ అర్చక కుటుంబాలకు చెందినవారు వారసత్వం అర్చక పథకం క్రింద దరకాస్తుచేసుకోవచ్చు.** ఈ పథకంలో అర్చకులు,ప్రధాన అర్చకులు అని రెండు రకాలుగా ఉంటారని ఉత్తర్వులో పేర్కొన్నారు.



## సర్వీసు రూల్సుపై రంగరాజన్ హర్షం

సర్వీసు రూల్సు రూపొందించడం పట్ల **ఆలయ పరిరక్షణ ఉద్యమ కన్వీనర్ చిలుకూరి ఆలయ అర్చక ప్రముఖులు రంగరాజన్ హర్షం వ్యక్తం చేశారు.** వంశపారంపర్య అర్చక వ్యవస్థ అగమ్యగోచరంగా మారిన పరిస్థితుల్లో చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకున్నారని, ఇది **అర్చకులకు చాలా మేలు చేస్తుందని ఆయన అన్నారు. అర్చక సంక్షేమానికి కృషిచేస్తున్న ఐ.వై.ఆర్.కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వంశపారంపర్య అర్చకులకు కవచం లాంటిది. సర్వేజనా సుఖినేభవంతు అని ఆశీర్వదించే అర్చకులకు యోగక్షేమ ప్రసాదం అని తెలిపారు.**



## ఘనంగా జరిగిన జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి వారి జయంతి ఉత్సవాలు

**జ**గద్గురు శ్రీశంకరవిజయేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి వారి జయంతి ఉత్సవాలు కంచి పీఠంలో ఫిబ్రవరి 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా జరిగాయి.మూడురోజులపాటు ప్రముఖ సంగీత కళాకారులచే సంగీత కార్యక్రమాలు జరిగాయి.

# బాబు "బ్రాహ్మణ బంధు"

వార్తలు



ముఖ్యమంత్రికి అర్చక సమాఖ్య ఆశీర్వచనం

అమరావతి: **దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలలో పనిచేసే అర్చకులకు వారసత్వ హక్కును కల్పించి,వారి వయోపరిమితిని రద్దు చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును ఏ.పి.అర్చక సమాఖ్య కొనియాడింది.** దీనిపై జి.ఓ నెం 77జారీచేయడం చారిత్రకమని పేర్కొంటూ,30ఏళ్ళగా పోరాటం చేస్తున్న తమకు న్యాయం చేసినందుకు అర్చక సమాఖ్య ప్రతినిధులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. **బ్రాహ్మణ బంధు** అనే బిరుదుతో గౌరవించుకుంటామని తెలిపారు. ఫిబ్రవరి 20వతేదీన వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన అర్చక సమాఖ్య ప్రతి నిధులు వారసత్వ హక్కులతో హిందూధర్మాన్ని పరిరక్షించడమే కాకుండా **40వేల** పేద బ్రాహ్మణ **కుటుంబాలను ఆదుకున్నాడంటూ ఆయన వేదమంత్రోశ్చరణతో ఆశీర్వచనం అందించారు. ఇకనుంచి ముఖ్యమంత్రి,ఆయన కుటుంబసభ్యుల పేరున రాష్ట్రంలోని అన్ని ఆలయాలలో ప్రతినిత్యం అర్చన జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు.** 1997లో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడిన ఘనత కడా చంద్రబాబుదేనని అర్చక సమాఖ్య ప్రతినిధులు అన్నారు. ఇల్లుకట్టుకొనుటకు,ఉపనయనానికి,వైద్యానికి ఇలా అన్నివిధాలా సహాయంం చేస్తూ తమ జీవితంలో వెలుగులు నింపుతున్నారని సర్వదా రుణపడిఉంటామని అన్నారు. **బ్రాహ్మణుల పేదరిక నిర్మూలన కోసమే దేశంలో ఎక్కడా లేనట్లుగా రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందరి మత విశ్వాసాలను తాను గౌరవిస్తానని, ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని చెప్పారు. దైవచింతనతో మనలో అంతశక్తి పెంపొందుతుందని,మానసికంగా,ధృఢంగా,ఆరోగ్యంగా జీవించవచ్చని ఆయన అన్నారు.బ్రాహ్మణులకు నిరంతరం తన చేయూత ఉంటుందని,మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామని అర్చక సమాఖ్య ప్రతినిధులకు హామీ ఇచ్చారు.**

## సి.యంకు ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వినతి

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు మిగిలిన బడ్జెట్ కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మ సంక్షేమ సమాఖ్య ముఖ్యమంత్రిని కోరింది. ఫిబ్రవరి 20వతేదీన సి.యంను సమాఖ్య నేతలు శిరిపురపు శ్రీధర్,కే.వి.బలరామకృష్ణమూర్తి,మట్టనపల్లి ప్రసాద్,జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి,యం.ఏ.శేషాచార్యులు ఆధ్వర్యంలో 13జిల్లాల అర్చకుల,పౌరోహితులు బ్రాహ్మణులు కలిసి నేటివరకూ అపరిష్కృతంగా ఉన్న అర్చకులకు వంశపారంపర్య హక్కులకు చట్టబద్ధత చేసేందుకు సి.యంకు కృతజ్ఞతలు తెలిపి,ఆశీర్వచనాలు అందజేశారు.సంఘ నాయకులు ప్రస్తుతం బ్రాహ్మణ కార్పొరేషన్,బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ప్రారంభించిన కార్యక్రమాలు పూర్తయ్యేందుకు **ఈ ఏడాది మార్చి నాటికి అదనంగా మరో 60కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.**రాజకీయంగా బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందని, **బ్రాహ్మణ వర్గానికి రెండు యం.యల్.సీ సీట్లు కేటాయించాలని కోరారు.** సి.యంను కలిసినవారిలో ఆత్రేయబాబు,కోనంకి మారుతి,సుబ్రహ్మణ్యం,ఆంజనేయులు,రవి,శేషాచార్యులు,ఆదినారాయణశర్మ,రాంబాబు, జగన్,గిరి,ఫణిరాజు బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.


# 60 సం॥లకు షష్ఠిపూర్తి చేయడానికి కారణం

షష్ఠిపూర్తి అనే కార్యక్రమం 60సం॥లకి చేసుకొనుటకు ప్రమాణం ఉన్నది. ఈ షష్ఠిపర్తి అనే పదానికి **"ఉగ్రరథశాంతి"**అనే పేరు ఉన్నది.ఈ గ్రంథము ప్రకారం మృత్యువు 60సం॥రాలు ప్రవేశించినది మొదలు మానవుని వెంటాడి భార్యానాశనం,ధనహాని,అకాల మృత్యువు వంటి అనర్ధాలు కల్గించును. దాని నివారణకై **"ఉగ్రరథశాంతిని"**ఆచరించాలి. 60సం॥లు వచ్చిన తర్వాత జనన తిథి,మాసములు వచ్చిన రోజున ఆచరించాలి.జననతిథి,వార,నక్షత్ర,యోగ,కరణ,సంవత్సర,ఆయన ఋతు,మాస,పక్ష, మొదలుగా గల దూవతలందరినీ అవాహన చేసి పూజించి హెూమం చేసి దానములు ఇచ్చి సంతృప్తి చెందించి ఉగ్ర,మృత్యు,మృత్యుంజయుల అనుగ్రహం పొంది సంపూర్ణ ఆయురారోగ్యములు పొందుటే ఉగ్రరథశాంతి (షష్ఠిపూర్తి) చేయుటకు కారణం.

వార్తలు

# ప్రపంచశాంతికి యోగా

కోయంబత్తూర్: ప్రపంచమంతా శాంతిని కోరుకుంటున్నదని,అందరూ **కోరుకునే శాంతి యోగాతోనే సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు.** శారీరక,మానసిక ఆరోగ్యాలకు యోగా పాస్‌పోర్టు వంటిదని చెప్పారు. కోయంబత్తూరు జిల్లాలోని ప్రసిద్ద ఈశాయోగ కేంద్రంలో **112అడుగుల ఎత్తున్న నూతనంగా నిర్మించిన "ఆదియోగి" విగ్రహాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మహాశివరాత్రిరోజు ఆవిష్కరించారు.** అందరూ ఆసిస్తున్న శాంతి యోగాతోనే సాధ్యం. యోగా కళను కాపాడుకోవడం ఎంతో అవసరం. మనిషిలోని శక్తిని యోగా కాపాడు తుంది. **జీవం నుంచి శివం వద్దకు తీసుకెళ్ళు తుంది. మనస్సు, శరీరం, అంతరాత్మలను ఏకం చేసి నేను అనే స్వార్థం నుంచి మనం అనే నిస్వార్థం వైపుకు మళ్ళించి అందరినీ ఏకం చేస్తుంది. అహం నుంచి నిరాకార స్థితికి తీసుకెళ్ళి జీవాత్మను పరమాత్మగా మారుస్తుందని మోడీ తెలిపారు.** యోగా మనిషిలో నైతిక విలువలను పెంచుతుందని ప్రధాని తెలుపు.



కోయంబత్తూరులోని ఈషా యోగా కేంద్రంలో ప్రధాని మోదీ ఆవిష్కరించిన ఆదియోగి విగ్రహం

## శివుడు సర్వాంతర్యామి

**మహాదేవుడైన శివుడు సర్వాంతర్యామి. కాశీ నుంచి కోయంబత్తూరు వరకు ఆయన వ్యాపించి యున్నాడు. ఇక్కడికి విగ్రహావిష్కరణకు ఎన్నో దేశాలనుంచి ఎన్నో సంప్రదాయాలవారు వారు వచ్చినా అందర్లోని ఆధ్యాత్మిక చింతన ఒక్కటే. శివుడి మెడలో సర్పం,వినాయకుడి వాహనం ఎలుక,సుబ్రహ్మణ్యస్వామి వద్ద నెమలి, జన్మత: పరస్పరం శతృవులు అయితే శివైక్యం కావవడం వల్ల అన్నీ కలిపి జీవిస్తున్నాయి.** ఇదే భారతదేశంలోని శాంతియుత సహజీవనానికి నిదర్శనం. భిన్నదృవాలు కలిగిన మనిషి కూడా విభేధాలు విస్మరించి, ఆధ్యాత్మిక చింతనతో ఏకీకృతం కావాలి. పాత ఆలోచనల స్థానం కొత్త చింతనలను స్వాగతించడం మన సాంప్రదాయం. వాటిని సంస్కరించుకొని దైనందిన జీవితంలోకి తెచ్చుకుంటున్నాం. శివరాత్రి పండుగ ప్రకృతిని కాపాడుకోవడంతోపాటు,ఈ ప్రకృతికి అనుగుణంగా మన కార్యాచరణను రూపొందించుకొనే జాగరూకత స్ఫూర్తికి నిదర్శనమని మోడీ అన్నారు.

**ప్రకృతే దైవం:** ప్రకృతీ దేవుడూ ఒకటే అని ప్రధానిమోడఅ అన్నారు. అందుకే మన పూర్వీకులు ఈ విషయాన్ని వివిధ రకాల ప్రకృతి ఆరాధనద్వారా మనకు అందించారన్నారు. అప్పటికీ,ఇప్పటికీ యోగా పద్దతులు మారాయని,ఎన్ని మార్పులొచ్చినా, యోగాలోని మాధుర్యం తగ్గలేదన్నారు. భవిష్యత్ తరాలు యోగాను అర్థంచేసుకుని ఆచరించేలా ప్రేరేపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రధాని తెలిపారు. భిన్నత్వం ఘర్షణకు కారణం కాదనొ, అదే మన సంస్కృతిలోని గొప్పతనమని ప్రధాని తెలిపారు. ఆదియోగి ముఖ విశిష్టత: ప్రపంచంలో ఆదియోగిని విగ్రహ రూపంలో పెట్టాలన్న ఆలోచన వెనుక ప్రధాన కారణం గ్రహణశక్తిని పెంచుకోవడం ద్వారానే జీవితాన్ని మరింత ఉత్తమస్థాయికి తీసుకెళ్లడానికి వీలవుతుందని తెలియజెప్పడమేనని ఈశా ఫౌండేషన్ వర్గాలు పేర్కొన్నాయి. **సంఖ్యాపరంగా 112 ఎంతో విశిష్టమైంది. మానవుడు పరమోన్నత స్థితికి చేరుకొనేందుకు ఆదియోగి 112మార్గాలను తెలిపారు. మానవవ్యవస్థలో 112 చక్రాలున్నాయి. వాటిపై కృషిచేయడంవల్ల జీవితంలోని 112 పరిణామాల్ని అందుకోవచ్చు. ఈముఖం ఒక విగ్రహమో,ఆలయమో కాదు. ఇది ఒక ప్రేరణ కలిగించే రూపమని ఈశా ఫౌండేషన్ సద్గురు వాసుదేవ్ పేర్కొన్నారు. ఆదియోగి ముఖరూపు రేఖల్ని రూపొందించడానికి రెండున్నర సంవత్సరం పట్టింది. ఎనిమిది నెలల వ్యవధిలోనే విగ్రహాన్ని తయారుచేశారు. ముఖము కళాత్మకమైనదే కాదు. దానికి రేఖాగణిత పరమైన విశిష్టత కూడా వుంది. చిన్న చిన్న ఉక్కు పలకలతో విగ్రహానికి రూపుయివ్వడం ఎంతో కష్టసాధ్యమైంది.** కానీ తక్కువ వ్యయంతోనే తయారైంది. ఇకపై ఈ విగ్రహాన్ని సంరక్షించుకొనేందుకు చేసే వ్యయం కూడా తక్కువే అవుతుందని ఈశా ఫౌండేషన్ వర్గాలు పేర్కొన్నాయి.

# అమెరికాలో జార్జీయ తెలుగు బ్రాహ్మణ సంఘం "ప్రజ్ఞానం బ్రహ్మ" ప్రారంభం




అమెరికాలోని జార్జీయ రాష్ట్రంలోని తెలుగు బ్రాహ్మణుల సంఘం **"ప్రజ్ఞానం బ్రహ్మ"**ను ఫిబ్రవరి 19వతేదీన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు స్కైపు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభించారు. తదనంతరం అట్లాంటాలోని 150 తెలుగు బ్రాహ్మణ కుటుంబాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పరేషన్ రాష్ట్రంలోని 13జిల్లాల్లో బ్రాహ్మణుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల గురించి సవివరంగా తెలియజేశారు. బ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండాలని ఎంట్రప్రెనార్లుగా ఎదగాలని, సామాజిక బాధ్యతతో బీద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చెయ్యాలని ఉద్బోధించారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు.

ఫిబ్రవరి 19వ తేదీన ఉదయం అట్లాంటాలోని మిద్వేపార్కులో సంఘం మొదటి సమావేశం వైభవోపేతంగా జరిగింది. వేదమంత్రముల మధ్య సూర్య,గణపతి ఆరాధనతో,జ్యోతి ప్రజ్వలనతో వేదోక్తంగా శ్రీమతి విజయాలంక ఆహ్వానంతో కార్యక్రమం మొదలయ్యింది. ఫణికుమార్ వేద ఆశీర్వచనం తర్వాత ప్రొఫెసర్ రాజు పోలాప్రగడ డాక్టర్ కృష్ణమోహన్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీనివాస్ భాగవతం బ్రాహ్మణ సమాజం ఆవశ్యకతను వివరించారు. సందు యెల్లాప్రగడ వేదం ధర్మ పరిరక్షణకు ఈ **"ప్రజ్ఞానం బ్రహ్మ"** తోడ్పడుతుందని చెప్పారు. వెంకట్ పింగళి తెలుగు బ్రాహ్మణ సమాజ తీరుతెన్నులు,కార్యాచరణ పథకం గురించి సభ్యులకు వివరించారు. బ్రాహ్మణ ధర్మపరిరక్షణ వేదపాఠశాలల జీర్ణదేవాలయాల సంరక్షణ వంటి బృహత్ పథకాలలో పాలుపంచుకోవడం నుంచి బ్రాహ్మణ వివాహ వేదికగా ఐ.టి.నెట్ వర్కింగ్,యోగా,సంధ్యావందనం వరకు జార్జీయ తెలుగు బ్రాహ్మణ అసోసియేషన్ తోడ్పడుతుందని వివరించారు. అనుసంధానకర్తగా సాయిరామ్ కారుమంచి నడిపించిన పరిచయ కార్యక్రమం సభ్యుల్ని ఒక కుటుంబంగా మార్చింది. అట్లాంటాలో ఏ.బి.సి ప్రతినిధి అక్కడి తెలుగు పత్రిక ఇండియాట్రిబ్యాన్ సంపాదకులు రవిపోనంగి సభ ఆవశ్యకతను వివరించారు. వీరి సహకారంతో ఏర్పాటైన ఐ.వై.ఆర్.కృష్ణారావు వీడియో ఉప న్యాసం సభికులను ఎంతో ఆకట్టుకున్నది.



**తె**లంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు డా॥ కె.వి.రమణాచారి సందేశం మాజీమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సందేశం వినిపించారు. శ్రీనివాసదుర్గం కార్యక్రమ అనుసం ధానకర్తగా వ్యవహరించారు. అమెరికాలో **"బ్రాహ్మణ ఐక్యవేదిక"**గా ప్రజ్ఞాన బ్రహ్మ ఏర్పడడం పట్ల సభ్యులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సంస్థ ద్వారా ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టబడు తుందని అది అట్లాంటాతో మొదలవ్వడం ఎంతో సంతోషం కలుగు తున్నదన్న ఆనందం వ్యక్తం చేశారు.

**<u>కార్యవర్గం: సంఘ అధ్యక్షులుగా</u>** వెంకట్ పింగళి,కోశాధికారిగా శ్రీనివాసభాగవతం,కార్యదర్శిగా సాయిరాం కారుమంచి ,ఉపా ధ్యక్షులుగా శ్రీమతి విజయలంక వ్యవహరిస్తారు. కార్యక్రమానికి సురేష్‌గాదిరాజు,కొండలు నల్లజెర్ల సహకరించారు. కమల్ సాతులూరు ఈ కార్యక్రమానికి సౌండ్ మరియు మైక్ అందజేశారు. రవికిరణ్ తన కెమెరాతో కార్యక్రమాన్ని చిత్రీకరించారు. మారుతీ రెస్టారెంట్ రంగాచారి రుచికరమైన బ్రాహ్మణ భోజనం అందజేశారు.

# బ్యాంకుల కెళితే ఈ బాదుడేందిరో...? కరెంట్ టాపిక్స్

బ్యాంకుల్లో ఇక డబ్బు కట్టినా,ఉన్న డబ్బును విత్‌డ్రా చేసినా బాదుడే .దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ కోసం అనాలోచిత నిర్ణయాలు ఇటు కేంద్ర ప్రభుత్వం ఆర్.బి.ఐని ఇష్టారాజ్యంగా వినియోగించుకుంటున్నది. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది.బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడానికి ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. ప్రవేట్ బ్యాంకులైన ఐ.సి.ఐ.సి. యఫ్.డి.యఫ్,యాక్సిస్ బ్యాంకు వారు బ్యాంకులో తమ డబ్బును 4సార్లకంటే ఎక్కువ సార్లు విత్‌డ్రా చేస్తే,ప్రతిసారీ మినమం రూ.150/- మన ఖాతా నుండి కట్ చేస్తారు.ప్రతి వెయ్యికి రూ.5/- చొప్పున మన ఖాతా నుండి కట్ చేయబడుతుంది. గతంలో కేవలం ఏ.టి.యంలో విత్‌డ్రా మెట్రోపాలిటిన్ సిటీలలో విత్‌డ్రా చేస్తేనే ప్రతి విత్‌డ్రాకు రూ.20/- మనఖాతానుండి కట్ చేయబడేది. ఇపుడు అన్ని ప్రాంతాలకు విస్తరించే చర్యలు త్వరలో చేపట్టనున్నారు. స్టేట్ బ్యాంకులో మీ డబ్బే ,మీ సేవింగ్‌ఖాతోలో రూ.50వేలు ఉంటే అదే ఖాతాలో మీరు క్యాష్‌తో జమ చేస్తే మినిమం రూ.57.50పై॥లు మీఖాతోలో కట్ చేయబడుతుంది. అలాగే ఏ.టి.యం.ద్వారా ఒక ఖాతా నుండి మరో ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసినా మినిమం రూ.25/- మీ ఖాతా నుండి కట్ చేయబడుతున్నది. ఇతర బ్యాంకుల్లో కూడా రూ.15/- నుండి క్యాష్ జమలకు కట్ అవుతున్నది. ఇంతటితో ఆగక ఇపుడు మినిమం పెద్దసిటీలలో కనీసం వారిఖాతాలో రూ.5వేలు తప్పక కలిగి ఉండాలి,దానికన్నా తక్కువ మొత్తం మన ఖాతాలో ఉంటే రూ.75/- పెనాల్టి విధిస్తారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అయితే మినిమం మనఖాతాలో రూ.1000/- ఉండాలి.దానికన్నా తక్కువ మొత్తం ఉంటే మీ ఖాతాలో రూ.50/- కట్ చేయబడుతుంది.ఇది ఈ మార్చి 1నుండి అమలు అవుతున్నది. ఇక బ్యాంకుల్లో డిపాజిట్ ర.10లక్షలకన్నా ఎక్కువ ఉంటే ఇన్‌కంటాక్సువారు నోటీసులకు సిద్ధంగా ఉండాలి. ప్రతి బ్యాంకు వారు తమ రోజువారీ ట్రాన్స్‌ట్రాక్షన్స్‌లో ఎక్కువ మొత్తం డిపాజిట్ చేస్తే బ్యాంకువారే ఇన్‌కంటాక్సు వారికి వివరాలు పంపబడటం,వారు వెంటనే మనకు నోటీసులు ఇవ్వబడడం జరుగుతంది.మోదీ నల్లకుబేరుల్ని ఎంతమేరకు పట్టుకున్నారో,ఎంత మొత్తం వసూలు చేసారో మనకు తెలుసు. కానీ సామాన్యుడు మాత్రం తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నాడు. తినీ,తినక డబ్బు బ్యాంకుల్లో దాచిపెట్టుకొనేందుకు కూడా స్వేచ్ఛను కోల్పోవడం జరుగుతున్నది. 90రోజులు ఏ.టి.యంల్లో డబ్బులేక అప్పుడు ఇబ్బంది పడితే,ఇపుడు డబ్బు విత్‌డ్రాకు పరిమితి పెంచినా బ్యాంకుల్లో డబ్బులేని పరిస్థితి ఏర్పడింది. వేలాదిమంది బ్యాంకుల్లో దాచుకున్న సొమ్మును ఆదుర్ధాగా క్యాష్‌చేసుకోవడం జరుగుతన్నది. దానికి తగినట్లుగా క్యాష్ బ్యాంకుల్లో నిల్లలేని పరిస్థితి,పోనీ రిజర్వు బ్యాంకు తగినంత పైకం పంపలేని స్థితి ఏర్పడింది. బ్యాంకుల్లో సేవింగ్స్ ఖాతా పెట్టుకున్నవారి పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే ఇక వ్యాపారాలు సాగించేవారి పరిస్థితి వర్ణనాతీతంగా మారిపోనున్నది.

## ఐ.వై.ఆర్‌కు మంత్రి పదవి?



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పరేషన్ చైర్మన్ గా ఉన్న ఐ.వై.ఆర్.కృష్ణారావును యం.యల్.సి.గా గవర్నర్‌కోటాలో తీసుకుని,దేవాదాయశాఖమంత్రి పదవి ఇవ్వనున్నారని ఇటీవల నెట్‌లో పలు సైట్‌లలో హల్‌చెల్ చేస్తుంది. ఇందులో నిజానిజాలు బాబుగారికి లేదా కృష్ణారావుకే తెలియాలి.ఇటీవల అర్చకులకు సర్వీసురూల్సు చట్టభద్రతకు తీసుకువచ్చేందుకు కృషి చేసినందుకు కృష్ణారావును పలువురు అర్చక, బ్రాహ్మణ సంఘాలవారు ఆయన్ను అభినందించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని 13జిల్లాల్లోని అర్చకులు,బ్రాహ్మణ సంఘాలవారిని కలుపుకొని మున్సిపాలిటీ ఏరియాలో నియమితులైన కోఆర్డినేటర్లు చంద్రబాబునాయుడు గోత్రనామాలతో ప్రతి దేవాలయంలో పూజలు జరిగాయి. దీంతో బాబుగారు కుషీ అయ్యారని బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక యం.యల్.సి ఇవ్వలేదన్న అపప్రద నుండి బయటపడి ఆయనకు యం.యల్.సితో మంత్రి పదవి ఇవ్వనున్నట్లు ఒక రీజన్‌తో నెట్‌లో ప్రచారం జరుగుచున్నది.

**ప్రతి ఒక్కరూ శక్తికొద్ది పనిచేయాలి.అవసరాలమేరకు సహకరించాలి.**

# ఉపనిషత్కథలు: సచికేతుడు

## (ఓం ఉశన్ హ వై వాజశ్రవన:)



**"ఓం సహనావవతు..."**అని శాంతి మంత్రం.

వాజశ్రవుడి కుమారుడు వాజశ్రవసుడు.గౌతమ వంశంలో పుట్టాడు కనుక గౌతముడని పేరు.ఆయన్ని ఔద్ధాలకి,ఆరుణిఅని కూడా పిలుస్తారు.వాజశ్రవసుడ విశ్వజిత్ యాగాన్ని చేశాడు.ఆ యాగాన్ని చేసినవాళ్ళు యాగం పూర్తయ్యాక వాళ్ళకి ఉన్న సంపదలన్నీ దానంగా ఇచ్చివేయాలి.

విశ్వజిత్ యాగాన్ని పూర్తిచేసిన వాజశ్రవసుడి ఆశ్రమం గొప్ప గొప్ప పండితులతోను,మహర్షులతోను, ఋత్విక్కులతోను నిండిపోయింది.యాగం పూర్తయ్యాక తన సంపదలన్నీ దానం చేస్తూ,పూర్తిచేయించిన ఋత్విక్కులకి దక్షిణగా ఆవుల్ని ఇస్తున్నాడు. ఆ రోజుల్లో సంపద అంటే ఆవులే.ఎవరి దగ్గర ఎక్కువ ఆవులుంటాయో వాళ్ళే గొప్పవాళ్ళు.అతడి కొడుకు పేరు నచికేతుడు.

సచికేతుడు వివేకమంతుడు. మంచి గుణాలు కలవాడు. తండ్రి ఆవుల్ని దానం చేస్తూ అక్కడే ఉండి చూస్తున్నాడు. తండ్రి యాగం చెయ్యడం,అది పూర్తయ్యాక దానాలు చెయ్యడం,వాటిని తీసుకునేందుకుగొప్ప గొప్పవాళ్ళు రావడం అన్నీ చూస్తున్నాడు.

అవన్నీ చూసి వాటి గొప్పతనం తెలుసుకుని అటువంటి విషయాల మీద భక్తి శ్రద్ధలు పెంచుకున్నాడు. తండ్రి దానమిస్తున్న ఆవుల్లో చాలా వరకు ముసలివి,పళ్ళు లేనివి,గడ్డి కూడా తినలేనివి,ప్రసవించే శక్తిగాని,పాలిచ్చే శక్తి లేని ఆవుల్ని చూసి బాధపడ్డాడు. తండ్రి ఆరోగ్యంగా ఉన్న ఆవుల్ని దానం చెయ్యట్లేదు.వట్టిపోయినవి,ముసలితనంతో బాధపడుతున్నవి ఎందుకూ ఉపయోగించని వాటిని దానం చేసిన వాడు మరణించిన తరువాత నరక లోకానికి పోతాడని శాస్త్రాలు చెపుతున్నాయి. ఇంత గొప్ప యాగం చేసి కూడాఈ దానం వల్ల ఫలితం లేకుండా అయిపోతుందేమో! ఇప్పటికైనా ఆయనకి మంచి జరిగేలా చెయ్యాలి అనుకున్నాడు.

తండ్రి యాగాన్ని పూర్తి చేశాక తన దగ్గరున్నవన్నీ దానం చేసెయ్యాలని సచికేతుడికి అర్ధమైంది. తండ్రి దగ్గరికి వెళ్ళి **"నాన్నగారూ! యాగం పూర్తయ్యాక మీ దగ్గర ఉన్నవన్నీ దానం చేసెయ్యాలి కదా! మరి నన్ను ఎవరికి దానంగా ఇస్తున్నారు?"** అని అడిగారు.

చిన్నవాడు కనుక ఏదో అడుగుతున్నాడులే అనుకుని బదులు చెప్పకుండా ఊరుకున్నాడు వాజశ్రవసుడు. సచికేతుడు మాత్రం ఊరుకోక **"నన్నెవరికిస్తారు?"** అని మళ్ళీ అడిగాడు. ఇప్పుడు కూడా వాజశ్రవసుడు మాట్లాడకుండా మౌనంగానే ఉన్నాడు. ఏమైనా సరే తండ్రిని అడిగి తెలుసుకోవాల్సిందే అనుకుని తండ్రిని మళ్ళీ అడిగాడు **"నాన్నగారూ! నన్ను ఎవరికి దానంగా ఇస్తున్నారు?"** కొడుకు అదే విషయాన్ని వదలకుండా మళ్ళీ మళ్ళీ అడగడంతో వాజశ్రవపుడికి కోపం వచ్చి **"నిన్ను యముడికిస్తాను"** అన్నాడు విసుగ్గా.

తండ్రి చెప్పిన సమాధానం విని సచికేతుడు ఆలోచనలో పడ్డాడు.**"తండ్రికి తను పెద్ద కొడుకు. తండ్రి దగ్గర ఉన్న శిష్యుల్లో అందరికంటే మొదటివాడుగా లేకపోయినా చదువులో ఆఖరువాడు మాత్రం కాదు. అటువంటి తనను తండ్రి యముడికి ఆయన ఏం సాధించాలని అనుకుంటున్నారు? నావల్ల యముడికి మాత్రం ఏం ఉపయోగం?** అయినా తండ్రి అన్న మాటని నిలబెట్టుకోవాలి. తండ్రి చెప్పినట్లు వినడమే తనకు ధర్మం అని నిర్ణయించుకున్నాడు.

సచికేతుడు అడిగిన దాన్నే మళ్ళీ మళ్ళీ అడగడంతో కోపం వచ్చి యముడికి ఇస్తాను అన్నాడు. అలా అన్నందుకు వాజశ్రవసుడు తనలో తను బాధపడుతున్నాడు.కొడుకు ఎంత చెడ్డవాడైనా అతణ్ణి భరిస్తాడు. కానీ,చచ్చిపోవాలని ఏ తండ్రి కోరుకోడు. గొప్ప పండితుడై ఉండి కూడా తను మాత్రం కోపంతో వివేకాన్ని కోల్పోయి యముడికిస్తాను అన్నాడు. అలా అన్నందుకు ఇప్పుడు తనలో తమ కుమిలిపోతున్నాడు.

వివేకవంతుడైన సచికేతుడు తండ్రి పడుతున్న బాధని అర్ధం చేసుకుని తనకు కలిగిన జ్ఞానంతో తండ్రికి నచ్చ చెపుతున్నారు**"తండ్రి ఎందుకు బాధ పడుతున్నారు? ఇంతకు ముందు వంశంలో ఉన్న తాతల్ని,ముత్తాతల్ని గుర్తుకు తెచ్చుకోండి. వాళ్ళు అన్నమాటని నిటబెట్టుకున్నారు.ఎప్పుడు నిజాన్నే పలికారు. ఇప్పుడున్న వాళ్ళు కూడా ఎలా ప్రవర్తిస్తున్నారో గమనించండి.ధాన్యం మొలకలొచ్చి పెరిగి పండిరాలిపోతుంది.అదే విధంగా మనషి కూడా పుట్టి పెరిగి మరణిస్తున్నాడు.మళ్ళీ పుడుతున్నాడు."**

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**మూర్ఖులు ప్రసంసించే సందర్భాలలో వివేకులు కేవలం ఆమోదిస్తారు.**

12వ పేజీ తరువాయి. . .



"మాటకు కట్టుబడి ఉండడం మానేసి అబద్ధంలో జీవించడం వల్ల ఉపయోగం ఉండదు. నిజాన్ని గ్రహించి మాటకు కట్టుబడి ఉండండి. ఆడిన మాట తప్పకండి.తాత ముత్తాతల మార్గాన్ని అనుసరించండి. నన్ను గురించి బాధపడకుండా ఆనందంగా నన్ను యమలోకానికి పంపండి" అని తండ్రికి నచ్చచెప్పి యమలోకానికి వెళ్ళాడు.

అగ్ని స్వరూపుడైన అతిథి అహారం తీసుకోకుండా ఎవరి ఇంట్లో ఉంటాడో ఆ ఇంట్లోవాళ్ళు అప్పటి వరకు చేసుకున్న పుణ్యమంతా పోగొట్టుకుంటారు. "ధర్మానికి మారుపేరైన తన ఇంట్లో అధర్మం జరగడం మంచిది కాదు. దీని ఫలితం దారుణంగా ఉంటుంది. నిప్పుని తెలిసి ముట్టుకున్నా తెలియక ముట్టుకున్నా కాలుతుంది. ఆహారం లేకుండా తన ఇంట్లో జరిగింది కనుక,అది తను చేసినట్టే అవుతుంది. ఇప్పుడే ప్రాయశ్చిత్తం చేసుకుని ఈ దోషం నుంచి బయట పడాలి" అనుకున్నాడు.

యమధర్మరాజు సచికేతుణ్ణి చూసి "బ్రహ్మస్వ రూపుడవైన నువ్వు మాకు అతిథివి.కనుక వయస్సులో చిన్నవాడివైనా నీకు నమస్కారం పెడుతున్నాను. అతిథిగా ఇంటికి వచ్చినవాడు అగ్ని దేవుడితో సమానమంటాడు. నువ్వు మా ఇంటికి వచ్చి మూడు రోజులు ఉన్నావు. కాని మూడు రోజులూ నువ్వు ఆహారం లేకుండా గడిపావు. నా ఇంట్లో నీకు అతిథి సత్కారం జరగలేదు. నా తప్పుకి మన్నించి నన్ను క్షమించి నన్ను క్షమించు నాకు మంచి జరిగేటట్టు దీవించు.నేను చేసిన ఈ పాపానికి పరిహారంగా నీకు మూడు వరాలు ఇస్తున్నాను.కోరుకో!" అన్నాడు.

యమధర్మరాజు చెప్పిన మాటలు విని సచికేతుడు ఆయన కోరిక ప్రకారం మూడు వరాలు అడగడానికి అంగీకరించాడు. మొదటి వరం ఈ విధంగా కోరుకున్నాడు. "నన్ను చూసిన నా తండ్రి ఆందోళన వదిలి నువ్వు పంపించగా వెళ్ళిన నన్ను చూసి సంతోషంగా ఆదరించాలి."

యమధర్మరాజు "సచికేతా! నీ తండ్రికి కలిగిన ఆందోళనలన్నీ పోయి సంతోషంగా ఉంటాడు. మృత్యుముఖం నుండి బయట పడి ఇంటికి వచ్చిన నిన్ను చూసి సంతోషపడతాడు.ఈ వరాన్ని నీకు ఇస్తున్నాను"అన్నాడు.

"యమధర్మరాజా! స్వర్గలోకంలో అసలు బాధలే ఉండవనీ,ఆకలి,దాహం,ముసలితనం,మృత్యువు,కష్టాలు లేకుండా జీవుడు అక్కడ సుఖసంతోషాలతో ఉంటాడని విన్నాను. స్వర్గానికి చేరడానికి సాధనం అగ్ని విద్య,స్వర్గానికి వెళ్ళాలని అనుకున్న వాళ్ళు ఆ విద్య నేర్చుకుని అమరత్వాన్ని కూడా పొందుతున్నాడు. నీకు తెలిసిన ఆ యజ్ఞరహస్యాన్ని నాకు రెండో వరంగా ప్రసాదించు" అన్నాడు సచికేతుడు.

యమధర్మరాజా! "సచికేతా నువ్వన్నది నిజమే. స్వర్గం చేరడానికి మార్గం చూపించే అగ్ని విద్య నాకు తెలుసు.అది శాశ్వతంగా స్వర్గంలో ఉండిపోడానికి ఉపయోగించే సాధనం. ఆ విద్యని నీకు పూర్తిగా నేర్పిస్తాను. దాన్ని నేర్చుకుని చావు,పుట్టుకలు లేని స్థితికి చేరుకో!"అన్నారు.

విశ్వమంతటికి ఆధారమైన అగ్ని విద్య గురించి సచికేతుడికి వివరించాడు. ఎన్ని ఇటుకలు కావాలో,ఎటువంటివి కావాలో, ఎలా అమర్చాలో,హోమనిర్వహించడం ఎలాగో అన్నీ కూలంకషంగా వివరించి చెప్పాడు.

యముడు చెప్పిందంతా శ్రద్ధగా విని,విన్న దాన్ని విన్నట్టుగా మళ్ళీ యముడికి వినిపించాడు.సచికేతుడు. అతడి ధారణాశక్తికి యముడు సంతోషపడ్డాడు. "సచికేతా!నీ ధారణాశక్తి,ఒక్కసారి చెప్పగానే అర్థం చేసుకోగలిగిన నీ బుద్ధి బలం చూసి నాకు చాలా ఆనందంగా ఉంది. నీకు మరొక వరం కూడా ఇవ్వాలని అనుకుంటున్నాను. నేను నీకు ఉపదేశించిన అగ్ని ఇప్పటి నుంచి నీతో 'సచికేతాగ్ని' అని ప్రసిద్ధి చెందుతుంది. రకరకాల రంగులతో ఉన్న ఈ మాలని కూడా నీకు ఇస్తున్నాను తీసుకో"అని చెప్పి ఒక మాలని ఇచ్చాడు.

యమధర్మరాజు "సచికేత యజాన్నిమూడు సార్లు చేసినవాడు "త్రిణాచితేతుడు"అని పిలువబడతాను. యాగం,అధ్యయనం, దానం అనే మూడు కర్మల గురించి తెలుసుకుని యథావిధిగా జరిపించి శరీరం పతనం అవక ముందే జీవుడు మరణాన్ని గెలిచి దు:ఖమనేది లేకుండా స్వర్గాన్ని చేరి ఆనందంగా ఉంటాడు. స్వర్గానికి చేర్చగలిగిన ఈ వాచికేతాగ్ని నేను నీకు ఇచ్చిన వరం.ఇది నువ్వు కోరి తెలుకున్న యజ్ఞం.ఇక మీదట నీ పేరు మీద ఇది "నాచికేత యజ్ఞం"అని పిలువబడుతుంది."సచికేతా! మూడవ వరాన్ని కోరుకో!" అన్నాడు.యమధర్మరాజు.


మొదటి రెండు వరాల ఆత్మకి సంబంధించినవి కాదు. కాబట్టి అవి అవిద్యను పోగొట్టలేవు. ఇప్పుడు సచికేతుడు మూడో వరంలో బ్రహ్మవిద్యకు సంబంధించిన విషయాన్ని వరంగా కోరుకుంటున్నాడు.

సచికేతుడు 'యమధర్మరాజా! మనిషి మరనించాక కలిగే సందేహం ఇది.మానవుడు చనిపోయాక ఆత్మ ఉంటుందని కొందరు .ఉండదని మరికొందరు అంటున్నారు. నీ ద్వారా నా సందేహాన్ని తీర్చుకోవాలని దాన్నే మూడవ వరంగా కోరుతున్నాను"అన్నాడు వినయంగా.

మిగతావచ్చే సంచికలో . . .


మనం కోరుకున్న పనిని చేయలేకపోతే,కనీసం చేయగలిగిన పనిని చేయాలి.


# భద్రాద్రి రామచంద్రుని ఈ లీలకు వివరణ తెలుపరూ మహాశయా!





నాపేరు రెండుచింతల ప్రభాకరశాస్త్రి.భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలోని బస్‌లో చెకింగ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశాను. భద్రాచలం నుండి వెంకటాపురం మధ్యలో దుమ్ముగూడెం,పర్ణశాల గ్రామాలు కలవు. ఒకరోజు వేపవి కాలంలో 6 గంటలకు బస్సు చెకింగ్ నిమిత్తం అడవి నుండి సుడిగాలికి ఆకులు,చెత్త కొట్టుకు వచ్చింది.నేను చెట్టు నీడకై నిలిచాను.గాలి ఆగిన తదుపరి చెట్టుక్రింద నిలిచిన ఆకులు చూచి వాటిని సేకరించి,వాటిని ఒక సంచిలో వేసుకొని ఇంటికి చేరాను.ఆ తర్వాత వాటిని జాగ్రత్త చేసాను. కొన్ని ఆకులు రామకోటి వ్రాసిన యాత్రికులకు పంచాను. చాలా మంది సంతోషించారు. దీనివల్ల భగవంతుడు తనను,తన కుటుంబాన్ని చల్లగా చూశాడు. ఆ ఆకులను చూచి **అందులోని అంతరార్థం తెలుసుకోవడానికి పండితులు, పెద్దలకు చూపించాను.దానికి రామాయణంలో జరిగిన సంఘటనలు గూర్చి క్లుప్తంగా పలువురిని అభ్యర్థించాను.** అయితే ఎవరూ తగిన వివరణ చేయలేక పోయారు. లోగడ దేవస్థానమునకు వచ్చే యాత్రికులకు పంచడం కూడా జరిగింది. **"హనుమాన్ పత్రము"**అను వాక్యముతో ఈ ఆకులను ఫోటోస్టాట్‌చేసి పంపుతున్నాను. ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో ఉంటున్నట్లు పేర్కొన్నారు.వారు పంపిన మూడు జిరాక్స్ కాఫీలను ప్రచురింబడింది. **1.సీతారామచంద్రులవారి పాదముద్రలు, 2.భద్రాచలం స్వామివార్ల మూల విరాళ్ ఫోటో,3.ఆకులపై శ్రీఆంజనేయస్వామివారి ప్రతిమ.దీని వివరణ ఎవరైనా గుర్తిస్తే ప్రచురిస్తాము.**



# బ్రాహ్మణ విద్యార్థులకు రూ.2.60 లక్షల ఉపకారవేతనాల పంపిణీ


ఉపకారవేతనాన్ని విద్యార్థికి అందిస్తున్న ముఖ్య అతిథులు.. చింతలపాటిని సత్కరిస్తున్న ట్రస్టు సభ్యులు

నెల్లూరు:పేద బ్రాహ్మణ ఉన్నత విద్యా సహాయక ట్రస్టు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26వతేదీన ట్రంకురోడ్డులోని టి.వి.ఎస్.కళ్యాణసదన్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా సమన్వియకర్త ఉచ్చి భువనేశ్వరప్రసాద్, టి.వియస్. సత్రం చైర్మన్ డాక్టర్ ఎస్.వీ.ఎల్.వరప్రసాదరావు,ఉపాధ్యక్షులు ఎం.వీ.చలం,కార్యదర్శి యనమండ్ర నాగదేవి ప్రసాద్‌లు హాజరై 130 మంది విద్యార్థులకు రూ.2.60 లక్షల ఉపకారవేతనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు దాతల సహకారంతో అందిస్తున్న ప్రోత్సహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.తిరుపతిలో రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం వారి మహామమక్షపాధ్యా పురస్కారాన్ని అందుకున్న విశ్రాంతి వేద సంస్కృత పాఠశాల ఉపాధ్యాయులు చింతలపాటి పూర్ణానంద శాస్త్రిని ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు పూర్ణానందశాస్త్రి ప్రతిభను,వేద సంస్కృత విద్యలో ఆయన ప్రావీణ్యాన్ని కొనియాడారు.



## ప్రకాశంజిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ కార్యక్రమాలు



ప్రకాశంజిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ సమన్వయకర్త శ్రీమతి కుసుమ కుమారి ఫిబ్రవరి నెలలో అర్చకులకు సర్వీసు రూల్సు ప్రకటించిన రాష్ట్రముఖ్య మంత్రి నారు చంద్రబాబునాయుడికి, కార్పొరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావుకు అర్చకులు,బ్రాహ్మణ సంఘ నేతలతో పూజలు నిర్వహించారు, కార్పోరేషన్‌కు రూ.500కోట్లనిధులు ప్రభుత్వం కేటాయించాలని వినతి పత్రాన్ని జిల్లాలోని శాసనసభ్యులను,యం.పి.యం.యల్.సిలకు ,జిల్లాలోని శాసనసభా నియోజకవర్గ కోఆర్డినేటర్లతో శ్రీమతి కుసుమకుమారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

# వ్యక్తిత్వ వికాసం రామచిలుకలు నేర్పిన పాఠం



ఒక రోజు వేటగాడు ఒకడు అడవిలోకి వెళ్ళాడు.

అడవి మధ్య ప్రాంతంలోకి వెళ్ళిన అతడికి, ఒక పెద్ద చెట్టును ఆశ్రయించుకొన్న అనేక రామచిలుకలు కనించాయి. వాటిని చూడగానే అతడు ఆనందంతో పొంగిపోయాడు.

ఆ రామచిలుకలను పట్టుకొనే ఉద్దేశ్యంతో వేటగాడు ఆ చెట్టు కింద వల విసిరి,దాంట్లో ధాన్యం చల్లాడు. తరువాత అతడు,అక్కణ్ణుంచి ఒక చెట్టు వెనుకకు వెళ్ళి దాక్కున్నాడు.

కాసేపటికల్లా అతడు ఎదురు చూసినట్లే రామచిలుకులు ధాన్యం కోసం ఎగురుకుంటూ వచ్చి వలలో చిక్కుకున్నాయి.

వెంటనే వేటగాడు చెట్టు మరుగు నుండి బయటకు వచ్చి వలలో చిక్కుకున్న పక్షులను పట్టుకోవడానికి వెళ్ళాడు.

అదే సమయంలో ఆ దారిగుండా ఒక ముని రావడం తటస్థించింది. వలలో చిక్కుకుపోయిన రామచిలుకలను చూడగానే ఆయన హృదయం ద్రవించిపోయింది.

చిలుకలను పట్టుకోబోతున్న ఆ వేటగాడితో ఆయన, **"ఓ వేటగాడా! ఈ చిలుకలను చంపవద్దు!"**అని విన్నప ధోరణిలో చెప్పారు.ముని విన్నపాన్ని వేటగాడు సుతిమెత్తగా తిరస్కరించాడు.

అతడు మునిలో ఇలా చెప్పాడు. **"స్వామీ! నేడు నాకు ఈ చిలుకలే ఆహారం. కనుక వీటిని చంపడం తప్ప నాకు వేరే దారి లేదు. చిలుకలకు బదులుగా వేరే మరేదైనా ఆహారం మీరు నాకు ఇవ్వగలిగితే. ఈ చిలుకలను నేను చంపకుండా వదలి వేస్తాను."**

అందుకు ముని నావద్ద కొద్దిగా ఆహారం ఉంది. దాన్ని నీకు ఇస్తాను.చిలకలను దయచేసి విడిచిపెట్టు. అందుకు వేటగాడు సమ్మతించాడు.

తను చెప్పినట్లే ముని తన వద్ద నున్న ఆహారాన్ని వేటగాడికి ఇచ్చాడు. వేటగాడు ముని ఇచ్చిన ఆహారం పుచ్చుకున్నాడు. ఆతర్వాత అతడు వలలో చిక్కుకున్న చిలుకలను వదిలివేశాడు. అపుడు ఆ ముని చిలుకలను చూస్తూ **చిలకల్లారా! ఇతడు వేటగాడు.వేటగాడు వస్తాడు వల విసురుతాడు. దానిలో ధాన్యం చల్లుతాడు. మీరు చెట్టుమీద నుండి ఎగురుకుంటూ వచ్చి వేటగాడు విసిరిన వలలో చిక్కుకోకండి అని హితవు చెప్పాడు.** ఈ విధంగా చెప్పి ముని తన దారిన తాను వెళ్ళిపోయాడు. వేటగాడు కూడా చిలుకలను వల నుండి వదిలిపెట్టిన తర్వాత తనదారిన తాను వెళ్ళిపోయాడు. వేటగాడు మళ్ళీ చిలుకలను పట్టుకోవాలనే ఉద్దేశ్యంతో వలతో అదే చెట్టు వద్దకు వచ్చాడు. వేటగాడిని రామచిలుకలు చూసాయి. వేటగాడ్ని చూడగానే **చిలుకలన్నీ ముక్త కంఠంతో చిలకల్లారా! ఇతడు వేటగాడదు వేటగాడు వస్తాడు. వలవిసురుతాడు. దానిలో ధాన్యం చల్లుతాడు. మీరు చెట్టుమీద నుండి ఎగురుతూ కిందకి వచ్చి,వేటగాడదు వేసిన వలలో చిక్కుకోకండి అని పలికాయి.** చిలుకలు పలికిన మాటలు విన్న వేటగాడు చిలుకలు మునుపు జరిగిన ఘటనను ఇంకా మరిచిపోలేదు. ఇక్కడ నేను వల విసిరినా,ఈ చిలుకలు నా వలలో చిక్కుకోవు. కనుక ఇక్కడ వవల విసరడం వలన ఏ ప్రయోజనం ఉండదు అని తనలో అనుకున్నాడు.ఇలా యోచించిన వేటగాడు అక్కడ వల విసరడం మానుకొని మరోచోటుకు వెతకడానికి వెళ్ళిపోయాడు.

**ఒకనెల గడిచిపోయింది.** మళ్ళీ చిలుకలు ఆశ్రయించుకున్న అదే చెట్టువద్దకు వచ్చి వేటగాడు వలతోపాటు వచ్చాడు. ఇప్పుడు కూడా వేటగాడ్ని చూచాయి.వెంటనే **అవి వేటగాడి వంక చస్తూ,చిలకల్లారా! ఇతడు వేటగాడు, వేటగాడు వస్తాడు దాంట్లో ధాన్యం చల్లుతాడు,మీరు చెట్టుమీద నుండి ఎగురుతూ వచ్చి,వేటగాడు వేసిన వలలో చిక్కుకోకండి అని ముక్త కంఠంతో పలికాయి.**

మిగతాప్రక్క పేజీలో . . .

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

15వ పేజీ తరువాయి . ..

ఆ పలుకులు విన్న వేటగాడు మునుపు జరిగినదంతా ఇంకా జ్ఞాపకంలోనే ఉంది. ఇవవి నా వలలో పడవు. కాబట్టి ఇక్కడకు నేను రావడం నిష్ప్రయోజనమని భావించి,వల విసరడానికి వేరే మరోచోటు వెతుక్కుంటూ వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత **దాదాపు నాలుగు నెలల కాలం గడిచిపోయింది.** మళ్ళీ ఆ వేటగాడు చిలుకలున్న అదే చెట్టువద్దకు వల విసరడానికి చెట్టు వద్దకు ఉత్సాహంతో వచ్చాడు. **ఇపుడు కూడా చిలుకలు  వేటగాడ్ని చూసీచూడగానే ముక్తకంఠంతో గతంలో వలె అన్నాయి. ఆ పలుకులు విని వేటగాడు ఇదేం చోద్యం ఇంకా ఈ చిలుకలు నన్ను జ్ఞాపకం ఉంచుకున్నాయి. ఇవి నా వలలో పడవని అనుకున్నాడు. అయినప్పటికీ అతడు ఈ రోజు నేను ఎంత తిరిగినప్పటికీ ఒక మృగం గానీ, ఒక పక్షిగానీ లభించలేదు. ఇక్కడ ఈ చిలుకలు కడా నన్ను మర్చిపోలేదు. అడవిలో తిరిగి తిరిగి నేనేమో బాగా అలసిపోయాను. సరే! ఈ చిలుకలు నా వలలో చిక్కుకోకపోయినా ఫర్వాలేదు. మరే పక్షులైనా ఈ,నా వలలో చిక్కుకోవచ్చుగదా అని కాస్తతర్కం జోడించి యోచించాడు. ఇలా యోచించి వెంటనే ఆ వేటగాడు వల విసిరి దాంన్లో ధాన్యం చల్లాడు. ఇలా వేటగాడదు చేయడం అక్కడున్న చిలుకలు చూస్తుండిపోయాయి.**

వేటగాడు వలలో ధాన్యం చల్లగానే చిలుకలన్నీ ముక్త కంఠంతో గతంతో వలె ఆ చిలుకలు పలుకుతూ ఒకమ్మడిగా ఒక్కొక్కటి వచ్చి ఎగురుకుంటూ వచ్చి వేటగాడి వలలో చిక్కుకుపోయాయి. **అప్పుడే వేటగాడికి ఇవి చెప్పింది తిరిగి చెప్పే చిలుకలు, ముని చెప్పిన మాటలను తిరిగి వల్లిస్తున్నాయి కానీ,ఆ మాటలకు అర్థమేమిటో చిలుకలకు బొత్తిగా బోధపడలేదు. అందుకే చిలుకలన్నీ వచ్చి ఇపుడు నావలలో చిక్కుకు పోయాయని అర్థమయింది.** తర్వాత అతడు వలల్లో చిక్కుకున్న చిలుకలన్నిటినీ చేజిక్కించుకున్నాడు.


**ఈకథలోని చిలుకల మాదిరే జనులలో అత్యధిక సంఖ్యాకులు ఉంటున్నారు. వారు అనేక మంచి విషయాలు వినడం చదువడం చేస్తున్నారు. కానీ వాటిన తమ జీవితంలో ఆచరణలలో మాత్రం చూపడం లేదు. మనం మంచి విషయాలు అనేకం వినాలి. చదవాలి. వాటిని మన జీవితాలకు అన్వయించుకొని ఆచరణాత్మకం చేయగలగాలి. అపుడే సార్థకత,హితవు చేకూరుతాయి.**

## ఎర్రాప్రగడకు క్షీరాభిషేకం



ఒంగోలు: ఎర్రన్న సాహితీ పరిషత్ **ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని,స్థానిక రెవిన్యూకార్యాలయం ప్రక్కన గల ఎర్రాప్రగడ విగ్రహానికి సమన్వయ సరస్వతి మధురభారతి బ్రహ్మశ్రీ సామవేద షణ్ముఖశర్మ క్షీరాభిషేకం, పుష్ప మాలాంకరణ నిర్వహించారు.** ఈ సందర్భంలో బ్రహ్మశ్రీ సామవేదం మాట్లాడుతూ ఏ దేశానికైనా,ఏ ప్రాంతానికైనా చరిత్ర చాలా అవసరమని కవిత్రయంలో ఒకరై తెలుగు భాష ప్రగతికి, అభ్యున్నతికి విశేష కృషి సలిపి,మహాభారత రచనలో భాగస్వామ్యాన్ని పొందిన ఎర్రన సాహితీ ప్రతిభను కొనియాడి అంజలి ఘటించారు. మాతృభాషా దినోత్సవాన్ని కేవలం ప్రభుత్వాలు లాంఛనప్రాయంగా ప్రకటించడం కాదని మహాత్ముల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ తెలుగు భాషా అభ్యున్నతికి ఉద్యమించాలని ఆకాంక్షించారు. తెలుగు భాష చరిత్రలేని అనాగరిక భాష కాదని,కొన్ని వేల సంవత్సరాల క్రిందట అనేక ప్రక్రియలతో విరాజిల్లి మన నాగరికత విజ్ఞానాన్ని లోకానికి చాటిన మహత్తరభాష యని పేర్కొన్నారు. నేటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ భాష పరిరక్షణకు కంకణబద్ధులై ప్రజలు తెలుగుభాషా ప్రచారాన్ని తమ భుజస్కంధాలపై మోయాలని పేర్కొన్నారు.మాజీ స్వాతంత్ర్య సమరయోధుడైన వివేకానంద,గాంధీజీ ప్రభోధించిన మాతృభాషా ప్రశస్తిని ప్రభుత్వాలు పాటించి,తెలుగు భాష అభ్యున్నతికి తొడ్పడాలని తెలిపారు. కార్యక్రమములో సాహిత్య పరిషత్ కన్వీనర్ మైనంపాటి సాయికుమార్,త్యాగరాజమందిరం మేనేజింగ్ ట్రస్టీ శ్రీరామచంద్రమూర్తి,బ్రాహ్మణ సేవా సమితి సహకార కార్యదర్శి మహంకాళి వెంకట శేషయ్య,అగస్త్యరాజు, శివసుబ్రహ్మణ్యం, స్వయంపాకుల యలమందకోటేశ్వరశర్మ పాల్గొన్నారు.


**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**





వ్యాస ప్రణీతమగు అధ్యాత్మ రామాయణం

# అధ్యాత్మ రామాయణం

-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*



" హనుమా! ఈ అంగులీకమున నా నామాక్షరములు ఉన్నవి. ఈ ఉంగరమును రహస్య ముగా సీతకు ఇమ్ము. ఈ కార్యము సాధించుటకు నీవు సమర్థుడవు. నీ బలము నేనెరుంగుదును. నీవు వెడలు మార్గము క్షేమకరంగా ఉండును. హనుమయే ఈ కార్యమును నిర్విఘ్నముగా కొనసాగించగలడని ముందుగనే రామప్రభు గ్రహించినట్లున్నది. శుగ్రీవాజ్ఞగా అందరూ బయలుదేరి అందందు తిరుగుచూ వింధ్యాటడవిలో భయంకరాకా రుడగు రాక్షసుని చూసిరి. అతడు పెద్ద పెద్ద ఏనుగిల్ని, వన్యమృగ ముల్ని భక్షించుచూ కనపడెను. కొందరు వానరులు అతన్ని రావణు డని కూడా అనుకొని కిలా కిలా శబ్దము చేయుచూ, వారి ముష్టి ఘాతములతో వారిని క్షణములోనే చంపిరి. అంత సులభముగా చంపబడుటవలన వాడు రావణుడు కాడని నిర్ధారించుకొని, మరొక గొప్ప అడవిని ప్రవేశించిరి. వారికి అక్కడ దాహము వేసెను. నోరు పిడత కట్టుకొనిచుండెను. అలా తిరగాడుచూ, గడగాద ములతో మూయబడిన పెద్ద కొండ గుహను చూచిరి.

అచటినుండి నీళ్ళతో రెక్కలు తడిసిన క్రౌంచములు, హంసలు వచ్చుట చూచిరి. అక్కడ నీరు లభ్యం కావచ్చునని హనుమ ముందుగానూ, వానర వీరులు వెనకగను ఒకరి చేతిని ఒకరు పట్టుకొనుచూ, లోపలిఇకి ప్రవేశించిరి. అలా చాలా దూరం వెళ్ళిన పిదప మణులవలె మెరియుచున్న జలసరోవరమును గాంచిరి. ఆ సరోవరం చుట్టూ బాగా పక్వమైన పండ్లు కలిగి ,క్రిందకు కొమ్మలు వాలిన చెట్లు కల్పవృక్షమువలె వారిక కన్పడెను. సర్వరక్షన సంపన్నమైన గృహములను అందు మణిరత్న వస్త్రాంత దులను దివ్యభక్షాన్నముండుట చూచిరి. కానీ భుజించు మానవ రూపం లేవీ కన్పించలేదు. కానీ కాకారమునకు కొంత సమీపమున యోగినీ వస్త్రములు ధరించి,ఏకాంతముగా ధ్యానమందుతున్న యోగినిని గనిరామె దేహ కాంతి దిక్కులను భ్రమింప చేయునట్లుం డెను. మహానుభావురాలగు ఆమెకు వానరసైన్యం భయభక్తులతో ప్రణమిల్లిరి.

అపుడు ఆయోగిని కన్నులు తెరచి ఎవరు మీరు? ఇటులేల వచ్చితిరి? ఎక్కడి వారు? మీరెవరి ధూతలు? నా స్థానము నకు ఏల వచ్చితిరి? అని ప్రశ్నించగా, జ్ఞానమూర్తి అగు హనుమ అమ్మా! మేము అయోధ్యాపతియగు శ్రీరాముడు దశరథ మహారాజుని జ్యేష్ఠపుత్రుడు ఆయన మహా భాగ్యశాలి అని లోక ప్రసిద్ధి. తండ్రియానతిని తలదాల్చిన ఆతడు భార్యా సోదరుడితో ఈ అడవులకు వచ్చెను. వారిఇ లేని సమయం చూచి, దురాత్ముడైన రామణుడు అతని భార్యను అపహరించి నాడు. పిమ్మట రాముడు తమ్మునితో వచ్చి శుగ్రీవుని వద్దకు వచ్చెను. సుగ్రీవుని మైత్రిని పొంది రాముని సతీమణి సీతను వెతికించెదను అని వాగ్దానము చేసి నాడు. సీతను వెతుకుచూ, మేమిచటకు వచ్చితిమి. అడవి యంతయూ గాలించుచుంటిమి. దాహం కలిగి, జలమును కోరి దైవయోగముతో ఇచటకు వచ్చినారము. అమ్మా! మా కథ మేము చెప్పితిమి. అమ్మా! మీరెవరు? మీ నామమేమి? మీరెందులకు ఇచట ఒంటరిగా ఉంటిరి. అని హనుమ ప్రశ్నించెను.

అందుకు ఆమె సంతోషం ప్రకటిస్తూ మీ ఇష్టమొచ్చి నట్లు ఫలములను భుజించండి. అమృతసమానమగు నీరును త్రాగండి. నా కథను మొదటి నుండియూ చెప్పెదను. వానరు లందరూ అట్లే యెనరించి, ఆ యోగిని కడకు వచ్చి చేతులు జోడించు కొని కూర్చుని ఉండిరి. దివ్యతేజస్వినియగు ఆమె హనుమంతునితో ఇట్లు చెప్ప తొడగెను.

హనుమా,వానరోత్తములారా! పూర్వము విశ్వకర్మకు హేమ అనెడి కుమార్తె కలదు. ఆ సుందరి తన అద్భుత నాట్యము తో శివుడిని ప్రసన్నం కావించుకున్నది. ప్రసన్నుడై ఆ ముక్కంటి ఈ దివ్య నగరమును, భవనమును సుందర సరోవర ఫల సమున్నతమైన ఈ వనమును ప్రసాదించెను. ఆమె వేలకొలది సంవత్సరములు ఇక్కడే నివసించెను. నేను ఆమె సఖిని. స్వయం ప్రభ అను నామము గల దివ్యగంధర్వ తనయను. కృష్ణభక్తురా లను. మోక్షేచ్ఛకలదానను. ఆమె బ్రహ్మలోకమునకు ఏగుతూ సర్వ ప్రాణులూ లేని ఈ ప్రశాంత ధామములో బ్రహ్మలోక మునకు ఏగుతూ, నీ విక్కడనే ఉంటూ తపము చేయుము, త్రేతాయుగమున విష్ణుమూర్తి దశరథ తనయునిగా జన్మించి, భూభారము తగ్గించు నిమిత్తార్థమై ఈ అడవులకు వచ్చి అపహ రించ బడిన భార్య కొరకరీ కానలలోనే విహరించగలడు. అతని భార్య సీతను వెతుకుచూ వానరులు నీ ఆవాసమునకు రాగలరు. వారిని పూజిస్తూ నమస్కరించి,యత్నపూర్వకముగా రాముని దర్శించి,సనాతనమైన విష్ణుపథమునకు పోగలవని చెప్పినది. అప్పటినుంచి తపస్సు చేసుకుంటూ,మీ రాకకోసం ఎదురు చూస్తున్నాను. నేను రాముని దర్శించుటకు వెడలుదును. మీరు

మిగతా ప్రక్కపేజీలో . . .

## 17వ పేజీ తరువాయి భాగం . . . . .



కనులు మసుకొనిన గుహ బయటకు చేరగలరు అని ఆమె చెప్పినట్లుగా వానరులు ఆమె చెప్పినట్లుగానే వానరులు కళ్ళుమసుకొని గుహ బయటకు చేరడం,అక్కడ నుంచి వారు మరో వనం వెళ్ళడం జరిగింది.

స్వయం ప్రభ శుగ్రీవ లక్ష్మణులతో కడియున్న రాముని దర్శించి పులకితురాలై తన అభీష్టము నెరవేరి నందులకు సంతోషముతో రామచంద్రా! నీ దాసిని. నిన్ను సేవించుటకొరకు ఇచ్చుటకు వచ్చితిని. వేల సంవత్సరములు నీకై దుష్కరమైన తపస్సును చేసి యున్నాను. మాయకు అందరాని నిన్ను నమస్కరించుచున్నాను. నీవు సర్వభూతములకు అగోచరుడవు. అన్నిటియందును బాష్యాంత రముల ఉండు వాడువు.యోగమాయ అనెడి తెరవెను యుండు మానుష దేహుడవు. సాధారణమైన అజ్ఞానులు నిన్ను ఎరుంగలేరు. మహాభక్తులగు వారికి కడా నీవు గోచరుడవు కాదు. మరి నా వంటి తాపసి ఎటుల గ్రహించగలుగును. రామా! నాహృదయమున నీ రూపం నిలుచును గాక! నా పెదవులయందు సదా నీ నామమే నిలుచును గాక! నీ పాదయుగళముల దర్శనమే మోక్షప్రదము. సంసారమార్గము చపక,సన్మార్గము చూపునది. నివృత్తమర్తుడవైన నీకు నమస్కారము. స్వాత్మాభి రాముడవు.నిర్గుణడవు,గుణాత్ముడవు, ఈశానుడవు.ఆదిమధ్యాంత రహితుడవు. నిన్ను పరమ పురుషొత్త మునిగా భావించెదను.నీ కెందునూ,ప్రియుల లేరు,ద్వేషులూ లేరు. నీమాయచే ఆవృత్తులైన వారుమాత్రమే నిన్ను ఆయా రూపములందు దర్శించుచున్నారు. అక్షరుడవు. నీ పుణ్యకథా శ్రవణము ఫల మిచ్చుటకు కోశల రాజు తప:ఫలము ఇచ్చుటకు కౌసల్యచే ప్రార్ధించబడి అవతరించబడితివి అని పెద్దలు చెప్పుదురు. కానీ కొందరు విభుడగు బ్రహ్మచేత ప్రార్ధించబడి దుష్ట రాక్షసుల నుండి భువిని రక్షింప నవధనతరించితివని,మానవ రూపమున వెలసితివని కొందరు చెప్పుచున్నారు. రఘునందనా! నీ కథలను ఎవరు విందురో, గానం చేయుదురో వారు భవసముద్రము దాటించగల నీ పాదపద్మములను చడగలరు. గొప్పవైప నీ విషయములనెట్లు స్తుతించగలను.రఘురామా! ప్రభూ! శరములు దాల్చి తమ్ముడగు లక్ష్మణునితో శుగ్రీవాదులతో పరివేష్టించి యున్న నీ పాద కమలము లకు నమస్కారము.

**మిగతా వచ్చేనెలలో . . .**

## వార్తలు

### కుమారి రమ్యకృష్ణకు ప్రతిభా అవార్డు



గుంటూరుజిల్లా ఆలూరు వేంకట రామాంజనేయురావు కుమారై ఆలరి వేంకట నాగ సాయి రమ్యకృష్ణ బి.యస్.సి .కంప్యూటర్ విభాగంలో 3వ సంవత్సరం చివర ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందున రాష్ట్ర ప్రభుత్వం **"ప్రతిభా అవార్డు"**ను జనవరి 10వతేదీన గుంటూరు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చేతులమీదుగా అందుకున్నారు.

ఫిబ్రవరి 19నుండి ప్రారంభమైన

### గన్నవరం-కాశీకి బోయింగ్ సర్వీస్ విమానం

189యంది ప్రయాణీకులు పట్టే భారీ బోయింగ్ 737-800 విమానాన్ని ఇందుకోసం సిద్ధం చేశారు. ఇప్పటివరకు ఎయిర్ బస్-320 లాంటి పెద్ద విమానాలనే చూసిన గన్నవరం ఎయిర్ పోర్టు,ఇప్పుడు బోయింగ్ విమానాన్ని చూస్తున్నారు. గన్నవరం నుంచి విమానాశ్రయం చరిత్రలోనే ఇంత పెద్ద భారీ విమానం నడవటం ఇదే మొదటిసారి. గన్నవరం నుంచి దేశంలోనే ప్రము ఖ పుణ్యక్షేత్రమైన కాశీకి నేరుగా ప్రత్యేక విమానం అందులోకి తీసుకువచ్చింది స్పైస్‌జెట్.ఇది 19వతేదీ మధ్యాహ్నం గం॥ 2.40ని॥లకు గన్నవరం నుంచి బయలు దేరి సాయంత్రం గం॥ 6.50ని॥లకు వారణాశి చేరుకుంటుంది. తిరిగి మర్నాడు ఉ దయం 10గంటలకు వారణాశిలో బయలుదేరి మధ్యాహ్నం గం॥ 2లకు గన్నవరం చేరుకుంటుంది.కేవలం 4గంటల 15నిముషాల్లో కాశీకి చేరుకునేలా భారీ విమానాన్ని ఇందుకోసం ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు వారణాశికి విమానంలో వెళ్ళాలంటే ఇక్కడి నుండి ఎయిర్ ఇండియా సర్వీసులో ఢిల్లీకి చేరుకుని అక్కడి నుండి మరొక విమానం మారాల్సి వచ్చేది. రైలు,రోడ్డు మార్గంలో వెళ్ళేందుకు 30గంటల సమయం పైగా పడుతుంది. నేరుగా విమాన సర్వీసు అందుబాటులోనికి రావడం నాలుగు గంటల్లోనే కాశీకి చేరుకొనే వీలుంటుంది.




**యజ్ఞోపవీతం వివాహబంధం-5 అతిత్వరలో విడుదల కానున్నది.**

మీ అబ్బాయి / అమ్మాయి పేరు ను నమోదు చేసుకోవడానికి కేవలం మార్చి నెలాఖరులోగా కలదు. **ఈ పుస్తకంలోని ఆఖరు పేజీలోని కూపన్ పూర్తిచేసి,రూ. 100/ -పంపితే ప్రచురించబడుతుంది.** కవర్‌పై యజ్ఞోపవీతం వివాహబంధం-5 కొరకు కేరాఫ్ యజ్ఞోపవీతం,5/51,శివాలయంవీధి,మార్కాపురం-523316కు పంపగలరు

# సంకల్పము-స్థల కాలాదులు

సేకరణ: శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు

**"కాలాయ తస్మైనమ:"**

**మా**నవుడు తన సుఖసౌఖ్యాలకు,సౌకర్యాలకు అవసరమైన కార్యభారాన్న వహించి,ఆనందమయమైన జీవితాన్ని సాధించుటకు సలిపే ప్రయత్నము యొక్క తలంపే **సంకల్పము**.అది **"మనోనిశ్చయము"**ను ప్రతిబింభిస్తుంది.

అలా సంకల్పించుకున్నప్పుడు-ఏమి చేయాలి? ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? ఎక్కడ చేయాలి? ఎప్పుడు చేయాలి? ఎవరు చేయాలి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. వీటి సమాధానాలను సమలంగా తెలిసికొని,సక్రమంగా చేసారంటే కార్యక్రమం అర్ధవంతంగా,సమర్ధవంతంగా సాగి, సత్ఫలితాన్ని అందిస్తుంది.

అదే విధంగా- మనోవాంచా ఫలసిద్ధి కొరకు భగవదనుగ్రహప్రాప్తికై చేయు పూజాకార్యక్రమములోని **"సంకల్పం"**లో చూడవచ్చును. ఆ సంకల్పాన్ని గమనిస్తే,గ్రహిస్తే-స్థలకాలాదుల విశేష వివరాలెంతో విస్మయకరంగానూ, విజ్ఞానదాయకంగానూ ఉంటాయి.

సంకల్పస్వరూన్ని స్మరించుకుందాము.

**"శుభే శోభన ముహుర్తే - శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య- అద్య-1.బ్రహ్మణ,2.ద్వితీయ పరార్ధే,3.శ్వేతవరాహకల్పే,4.వైవస్వత మన్వంతరే,5.అష్టావింశన్మహాయుగే ,6.కలియుగే,7.ప్రథమ పాదే,8.జంభూద్వీపే, 9.భరతవర్షే,10.భరతఖండే,11.మేరో,దక్షిణ దిగ్భాగే,12.శ్రీశైలస్య... ప్రదేశే,13.దండకారణ్యే,(ఆయా ప్రాంతాలను బట్టి),14.శ్రీ..... (నదులు) మధ్యప్రదేశే,15.మనం వుండే ప్రదేశం పేరు,16.శాలివాహనశకే......ఇంతవరకు తెలుసుకుందాం.**

**అధ్య = (అద్యతనము) = ప్రస్తుత కాలములోని. .**

**1.బ్రహ్మణ:= ప్రస్తుతం జరుగుతున్న (7) పదవ బ్రహ్మదేవుని కాలములో....ఇప్పటి శ్రీమన్నారాయణుని సంకల్పము వలన,1.మానవజన్మ,2.చాక్షుషజన్మ,3.వాచికజన్మ,4.శ్రావణ జన్మ,5.నాసికజన్మ,6.అండజన్మగల ఆరుగురు సృష్టికర్తల పాలనా కాలము ముగిసి,ప్రస్తుతం పద్మనాభుడైన శ్రీమహావిష్ణుని నాభికమలము నుండి ఉద్భవించిన 7వ బ్రహ్మయైన పద్మగర్భుని సృష్టి కార్యము జరుగుచున్నది.(తి.తి.దే.పంచాంగము).**

**2.ద్వితీయ పరార్ధే =** సద్మసంభవుడైన యీ బ్రహ్మదేవుని ఆయుర్భాగ్యము వంద సంవత్సరములు.అందులో ఇప్పటికి మొదటిసగం ముగిసి,రెండవ సగం ఆరంభమై,51సం॥లు నడుస్తున్నది.అందుకే ఇది ద్వితీయపరార్థమైనది.

**3.శ్వేతవరాహకల్పే:** బ్రహ్మదేవుని ఒక 'పగలు'ని గానీ,ఒక **'రాత్రిని'**గానీ **'కల్పము'**అంటారు.ఈ సంకల్పము ముందు విభాగములు,అవి.1.బ్రహ్మకల్పము,2.వరాహకల్పము,3.సద్మ కల్పము. ప్రస్తుతం రెండవదియైన వరాహ(శ్వేత)కల్పము జరుగుచున్నది.

భూదేవి అసహరించిన హిరణ్యాక్షుని వధించుటకై శ్రీమహావిష్ణువు శ్వేత వరాహ రూపము దాల్చిన కథ మన కందరకూ తెలిసిందే ! ఆ స్వామి పేరుతోనే ఇప్పటి **వరహకల్పము** జరుగుచున్నది.

**4.వైవస్వత మన్వంతరే:** సృష్టికాలప్రమాణం -నాలుగు యుగాలుగా విభజింపబడుతున్నది.అవి-1.కృత,2.త్రేతా,3.ద్వాపర,4.కలి యుగములో ఈ నాలుగు యుగాలు కలిసి ఒక మహాయుగము అవుతుంది.ఇటువంటి 71 మహాయుగాలు కలిసిన కాలాన్ని ఒక మనువు పాలించుచున్నాడు.దానిని 'మన్వంతరము'అను చున్నాము.ప్రస్తుతం పాలించుచున్న మనువు వైవస్వతుడు.ఈ వైవస్వరుడు సంజ్ఞాదేవి,సూర్యభగవానుల పుత్రుడు.సూర్యునికి 'వివస్వతుడు' అను పేరు కదా కలదు.కనుక అతని కుమారుడు వైవస్వతుడైనాడు. ఈతని పేరిటనే వైవస్వత మన్వంతరమని అంటున్నాము.

ఈ ఏడవ బ్రహ్మ 50సంవత్సరములు మొదటి వయోకాలములో ఆరుగురు మనువులు పాలించి గతించుగా ప్రస్తుతం 7వ వాడైన వైవస్వంత మనువు పాలనాకాలంలో మనమున్నాము.

**5.అష్టావింశన్మహాయుగే=**మనువు ఆయుర్ధాగ్యముగా నున్న 71 మహాయుగాలలో (అనగా మన్వంతర కాలంలో) ఇప్పటి 7వ మనువు అయిన వైవస్వతుడు ఈ పరిపాలన కాల్లఓ 27 మహాయుగాలు గడచిసోగా,ప్రస్తుతం 28వ మహాయుగంలో పాలించుచున్నారు. ఆ విధంగా ఇది అష్టావింశన్మహాయుగ మవుతున్నది.

**6.కలియుగే:** వైవస్వతుని 28వ మహాయుగంలో కృత,త్రేతా,ద్వాపర యుగము ముగిసి,కలియుగం నడుస్తున్నది.ఈ కలియుగానికి 4లక్షల32వేల సంవత్సరముల వ్యవధి.ద్వాపర యుగాంతంలో సంభవించిన శ్రీకృష్ణపరమాత్మ నిర్యాణం నుండి ఈ కలియుగం ఆరంభమైనది.ఈ కలియుగంలో. . . .

మిగతా ప్రక్కపేజీలో . . .

19వ పేజీ తరువాయి. . .

**7.ప్రథమపాదే=** 4లక్షల32వేల సంవత్సరముల పరిమాణంగల ఈ కలియుగాన్ని 4భాగాలు (పాదాలు) చేస్తే,ఒక్కొక్క పాదానికి లక్షా8వేల సంవత్సరాలు వస్తాయి. పంచాంగరీత్యా కలియుగాబ్దములు ఇంకప ప్రథమ పాదంలోనే గడుస్తున్నది.(తక్కిన సంవత్సఆలతో కలుపుకుని మదు పాదాలు గడిస్తేగానీ కలిముగం అంతం కాదు).

అట్టి ప్రథమ పాదంలో. . .

**8.జంబూద్వీపే=** సప్తద్వీపములైన 1.జంబూ,2.ప్లక్ష,3.శాల్మల,4.కుశ,5.క్రౌంచ,6.శాక,7.పుష్కర-ద్వీపాలలో ఒక్కటైప జంబూ (నేరేడు పండు ఆకారములో నున్న భూభాగము) ద్వీపములో . . .

**9.భరతవర్షే=** సప్తవర్షములైన 1.ఇలావృత్త,2.కేతుమాల,3.మరు,4.భద్రాశ్వ,5.భారత,6.రమ్యక,7.హైరణ్యక-వర్షాలలో ఒక్కటియైన భరతవర్షములో . . .

**10.భరతఖండే =** నవ ఖండాలైన 1.భరత ఖండం,2.ఇంద్రఖండము,3.చరుఖండం,4.గభస్తిఖండం, 5.నాగఖండం, 6.తామ్ర ఖండం,7.వారుణఖండం,8.సౌమ్యఖండం,9.గంధర్వఖండం...లలోని భరతఖండములో . . .

**11.మేరో: దక్షిణ దిగ్భాగే=**మేరువు అనునది ఒక బంగారు పర్వతము.అది భూమి చుట్ట మేఖల (మొలత్రాడు)వలె చుట్టుకొని వుండును.దాని చుట్టూ సూర్యచంద్రులు స్ఫురించుచుందురు.ఆ పర్వత శిఖరములందు దేవతలు విహరించు చుందురు.అంతటి ఘనత కల్గిన మేరుపర్వతమునకు దక్షిణ భూభాగములో నున్న. . .

**12.శ్రీశైల్య. . .ప్రదేశే =** ఈ శ్రీశైలం గురించి రెండు విధాలుగా చెప్పడం జరుగుచున్నది.శైవమతానలంబకులు (స్మార్తులు మున్నగువారు) కర్నూలు జిల్లాలో శ్రీభ్రమరాంబా సమేత శ్రీమల్లికార్జున స్వామివారు వెలసియున్న శైవక్షేత్రం"**శ్రీశైలం**"గురించి ,చెప్తుండగా. . . వైష్ణవ మతానుయాయులు-చిత్తూరుజిల్లాలోని-భూలోక వైకుంఠమైన "తిరుమల"గురించి చెబుతూ. . .

ఆ పుణ్యక్షేత్రాలకు తాము ఏ దిశ/కోణములో నివసించుచున్నారో దానిని చెబుతున్నారు.

'**శ్రీ**'అను పదానికి (అక్షరానికి) సమానార్థకంగా తమిళభాషలో 'తిరు'యని,

'**శైలం**'అను పదానికి (అక్షరానికి)సమానార్థకంగా తమిళభాషలో '**మలై**'అనియు అర్థాన్ని చెబుతూ,శ్రీశైలం అంటే తిరుమలగా భావించినట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా అట్టి శ్రీశైలానికి----------దిశ/కోణం-లో నున్న భూభాగంలో . . .

**13.దండకారణ్యే=** చతుర్దశారణ్యాలైన 1.నైమిశధారణ్యము,2.దండకారణ్యము,3.బదరికారణ్యము 4.చంపకారణ్యము, 5.కామికారణ్యము,6.కదళికారణ్యము,7.బృందారణ్యం,8.గృహారణ్యం,10.దారుకారుణ్యం,11.ఆనందకారణ్యం, 12.కేదారణ్యం,13.వృక్షారణ్యం,14.మహారణ్యములలో ఒక్కటియైన 'దండకారణ్యం'ప్రాంతాంలో నున్న-

**14.శ్రీకృష్ణా-కావేర్యో: మధ్య-ప్రదేశే =** తాము ఏ పవిత్ర నదుల మధ్యభాగమున నివసించుచున్నామో,ఆ నదుల పేర్లను స్మరించుచు

**15.రామక్షేత్రే=** పరశురామక్షేత్రే . ..తన తండ్రియైన జమదగ్ని మహర్షిని,కార్తవీర్యార్జుని కుమారుడొకడు చంపెనని నిన్న సరుశు రాముడు బాధపడి,క్షత్రియులపై ఆగ్రహించి,ఇరువది యొక్క మారులు భూమండలమంతా తిరిగి,ఎక్కడెక్కడవున్న క్షత్రియులనందరినీ వెదకి అక్కడికక్కడే వధించెను.దానితో క్షత్రియ శూన్యమైన భూమియంతయూ ఆతనికే చెంది రామక్షేత్రమైనది.అటువంటి రామక్షేత్రంలో . . (ఇది కొన్ని ప్రాంతాల్లోనే వాడుచున్నారు)

**16.బౌద్ధావతారే=** "దుష్ట శిక్షణ1శిష్ట రక్షణ'లకై శ్రీమన్నారాయణమూర్తి దశావతారములు ధరించి,భూమి నుద్ధరించెను.అందులో బౌద్ధావతారము ఈ కలియుగారంభంలో జరిగినది.ఇంకనూ కల్కిభగవానుని అవతారము రాలేదు గనుక-అంతవరకు బౌద్ధావతారమే మనుగడలోనున్న సమయంలో . . (ఇది కడా అన్ని ప్రాంతాలలో వాడుక లేదు)

**17.శాలివాహనశకే=**ఈ కలియుగంలో ఆరు శకములు వచ్చునని మహర్షులు నిర్ణయించారు.అవి-1.యుధిష్ఠిర,2.విక్రమార్క,3. శాలివాహన,4.విజయాభినందన,5.నాగార్జున,6.కల్కి-శకములు.వీనిలో ప్రస్తుతం శాలివాహన శకము జరుగుచున్నది.

ఈ శకము సువిశాల సామ్రాజ్య నిర్మాత అయిన ఆంధ్రచక్రవర్తి గౌతమీపుత్ర శతకర్ణి పేరుమీద వచ్చినదని,ఆతడు ముక్కలు,ముక్కలుగా చీలియున్న చిన్న చిన్న రాజ్యాలను ఏకంచేసి,ఏకచ్ఛత్రాధిపత్యంక్రిందకు తెచ్చేందుకు రాజసూయ యాగము చేశారు.అప్పటి నుండి '**శాలివాహనశకం**"ఆరంభమైనదని ఒక కథనం.పంచాంగరీత్యా ఈ హేవిళంబినామాంవత్సరమునకు శాలివాహన శకాబ్దములు 1939 అగుచున్నది.ఈ లెక్కన గౌతమీపుత్ర శాతకర్ణియే (క్రీ.శ.78-120సం॥లు)శాలివాహనుడై యుండడం సమంజసంగా తోచుచున్నది.


**అట్టి శాలివాహన శకమునందు-అస్మిన్ వర్తమానే=**ఇప్పుడు నడుస్తున్న . . .

**కాలం విలువ తెలిసి,ప్రాదేశిక విలువలను గుర్తించి సత్సంకల్పముతో ముందంజ వేస్తే,దైవబలం కదా తోడై సంకల్పసిద్ధి జరుగగలదు.అందుకే రేపటికోసం ఒక అద్భుత ఆలోచన. . .ఒక చక్కని నిర్ణయం..ఒక దివ్యసంకల్పం... చేయాలంటే...ఉగాది పండుగే సరైన సమయం!జీ శుభవేళ...ఒక మంచి దృఢసంకల్పం చెప్పుకుందాం,మంచిని సాధిద్దాం.**

**తన క్రోధాన్ని జయించినవాడు,ఎంత పెద్ద శత్రువునైనా అవలీలగా జయిస్తాడు.**




## వికాస మంత్రాలు




మనకు అత్యంత అవసరమైంది,మనం అతిగా వృథా చేసేదీ..మన కాలాన్నే! మన దు:ఖాల్లో సగానికి కారణం.. మనం దుర్వినియోగం చేసిన సమయమే!

# సమయ సద్వినియోగం

**నే**డు అద్భుతంగా జీవించాలి.అప్పుడు గడచిన ప్రతిరోజూ ఓ తీపి జ్ఞాపకం అవుతుంది.

మన తీరిక సమయాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలి! ఆ క్షణాలు సానబట్టన వజ్రాల్లాంటివి.వృధాచేసుకుంటే వాటి విలువను ఎన్నటికీ తెలుసుకోలేం! కానీ మెరుగు పెడితే అవి మన అద్భుత జీవనంలో మిలమిలమని మెరసే రత్నాలుగా రూపొందుతాయి.

ఈ ప్రపంచంలో అతి కష్టమైన పనులు మూడున్నాయి.అవి. రహస్యాన్ని దాయడం, గాయాన్ని మరవడం, తీరిక సమయాన్ని సద్వి నియోగం చేయడం.

పోయిన సంపదను కష్టపడి సంపాదించుకోవచ్చు. మరిచి పోయిన విషయాన్ని మళ్ళీ చదువుకుని జ్ఞాపకం చేసుకోవచ్చు. చెడి పోయిన ఆరోగ్యాన్ని మందులు మరియు మితాహారం ద్వారా బాగు చేసుకోవచ్చు.కానీ **వృథా అయి..పోయిన...సమయాన్ని తిరిగి పొందడం అసంభవం**

## దేశ ప్రగతికి బ్రాహ్మణజాతి ఎంతో తోడ్పడింది.-విశాఖశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి



కాలడి: (కేరళ)స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి నేటి వరకూ భారతదేశ ప్రగతికి బ్రాహ్మణజాతి ఎంతగానో తోడ్పడిందని,అటువంటి జాతిని కుటిల ప్రయత్నాలతో అన్ని రాష్ట్రాల్లోనూ అణగ తొక్కేస్తున్నారని విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరపానందేంద్ర సంస్వతి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిశంకరాచార్యుల జన్మస్థలమైన కేరళాలోని కీలడి గ్రామంలో జరిగిన **"అఖిలభారత బ్రాహ్మణ సదస్సు"**కు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణుల సలహాలూ,సూచనలు పాటించడం వల్లే అప్పట్లో రాజ్యాలు సుభిక్షంగా ఉండేవని, యజ్ఞయాగాదులతో రాజ్యాలు సుఖ,సంతోషాలతో ఉండేవని అన్నారు. కానీ నేడు బ్రాహ్మణులను గుర్తించి వారి సూచనలను,సలహాలను పట్టించుకునే వారే కరువయ్యా రన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాజకీయాల్లోనూ అణచివేస్తున్నారని మండిపడ్డారు. **బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించకపోతే ఉద్యమాలు చేసైనా ప్రభుత్వాల మెడలు వంచుతామని హెచ్చరించారు.**వేదాలనూ,ధర్మాలను క్షుణ్ణంగా తెలుసుకుని దేవాలయాలను అభివృద్ధి చేస్తూ తద్వారా సమాజంలో సుఖశాంతులకు పాటుపడుతున్న బ్రాహ్మణజాతి కుల ప్రాతిపదికన వచ్చిన రిజర్వేషన్లతో అణచివేతకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రాహ్మణజాతి ఎక్కడా తొణగకుండా అంతే స్ఫూర్తితో పోరాడటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ పోరాటంతో శ్రీశంకరాచార్య,శ్రీరామానుజ,శ్రీమధ్వాచార్యుల సాంప్రదాయ పీఠాలను,భక్తులను,బ్రాహ్మణ జాతి సభ్యులందరినీ కలుపుకుని త్వరలో దేశం మొత్తం పర్యటిస్తా మన్నారు.ఆలిండియా బ్రాహ్మణసంఘం వారు ఈ సదస్సుకు అనేక రాష్ట్రాల నుంచి సుమారు 15వేల మంది బ్రాహ్మణులు,బ్రాహ్మణ రాజకీయ నేతలు,ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.


## శతాధిక వృద్ధుడు అస్తమయం



సుబ్బరామయ్య శాస్త్రి

కురిచేడు: శతాధిక వృద్ధుడు మహాశివరాత్రిరోజు మృతి చెందారు. వేదపండితులు **కలువకొలను సుబ్బయ్యశాస్త్రి** శివైక్యం చెందారు.కురిచేడులో ఏ ఇంట్లో శుభకార్యం జరగాలన్నా ఆయనే ముహూర్తం ఖరారు చేస్తారు.గత కొన్నిరోజులుగా అనారోగ్యానికి గురైన సుబ్బరామయ్య శాస్త్రి శుక్రవారం మృతిచెందారు. శివునికి ఆయన అనేక వ్వలసార్లు రుద్రాభిషేకం చేశారు.వీరు శ్రీదత్తజయంతి రోజే జన్మించారు.ఆయన పెద్దకుమారుడు సుబ్బయ్యశాస్త్రి హిందూశ్వశాంలో దహన సంస్కారాలు నిర్వహించారు.

**మీరు మీ కుమారుడికి ఏదో ఒక బహుమతి ఇవ్వదలచుకుంటే ఉత్సాహాన్ని ఇవ్వండి.**



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

**ప్రశ్న: పూజాదికాలు ప్రారంభించేముందు ముందు గురువు ప్రార్థించాలా? గణపతిని ప్రార్థించాలా?**

**సమాధానం:** పూజాదికాలు ప్రారంభించే ముందు గణపతి పూజ తప్పక చేయాలి. మంత్ర సాధన చేసేముందు గురుప్రార్థన తప్పక చేయాలి. రెండూ రెండు సందర్భాలలో చేసినా తప్పులేదు గానీ,గణపతి ప్రార్థన లేని పూజ గురు ప్రార్థన లేని అనుష్టానం మాత్రం తగదు.

**ప్రశ్న: సంధ్యావందన సమయంలో ప్రయాణం చేస్తూ ఉంటే ఎలా ఆచరించాలి? ప్రత్యమ్నాయ పద్దతి ఉందా?**


**సమాధానం: "అశౌచే శౌచే వాపి కాలే సంధ్యావిధీయతే"**అని శాస్త్రం చెప్పింది.సంధ్యాసమయంలో సకాలంలో సంధ్యావందనం చేయునపుడు శుచి,అశుచి అనే వివేచన అవసరం లేదు. ఉన్నపళంగా నీళ్ళు తీసుకొని చేసుకోవచ్చు. నమాజ్ చేసేవాళ్ళు సమయం కాగానే ఎక్కడుంటే అక్కడే ఒక గుడ్డ పరిచి,నమాజ్ చేస్తూ ఉంటారు. చూస్తున్నాం కదా. రైళ్ళో క్రిందో లేక అప్పర్‌బెర్త్ మీద ఎక్కడో అక్కడ మనం అలా చేసేయాలి. రైలు లేక బస్సు,విమానం వంటి దానిలో ప్రయాణం చేస్తూ ఉంటే రైలు లోలాగా కూడా కుదరదు. అపుడు మానసికంగా చేసేయాలి. నీళ్ళు లేక పోయినా,దోసిళ్ళల్లో నీళ్ళు ఉన్నట్లుగా భావించి,సూర్యుని వైపు తిరిగి గాయత్రీ మంత్రంతో మూడు సార్లు ఆఘ్యమిచ్చి మిగిలిన భాగం గాయత్రీ మంత్రం అన్నీ మానసికంగా చేసుకుంటే,సంధ్యావందనం చేసినట్లే. సంధ్యాసమయంలో చేయడం ముఖ్యం.

**ప్రశ్న: శ్రీవెంకటేశ్వరస్వామి బింబంలో ఏమీ మార్పు ఉండదు.కానీ ఈశ్వరుని బింబములో వివవిధ రూపములు ఉండును.కారణం?**

**సమాధానం:** వేంకటేశ్వరస్వామి ఒకే రీతిగా వెలిసాడు. అందువలన మార్పు లేక ఒకే రీతిలో ఎక్కడైనా చూడగలుగుతాము. ఈశ్వరుని సేవ అకలం-సకలం అను రెండు విధానాలు ఉంటుంది. అకలం అంటే నిర్గుణ విరావేదతత్వం,**'లింగరపం'.** ఆరాధన ఏ దేవాలయంలో అయినా లింగరూపంలోనే ఈశ్వరునికి జరుగుతుంది. కాశీలో లింగరూపంలోనే చూస్తాము. అందులో మార్పు ఉండదు. కాగా,సకలం అంటే సగుణ సాకార విధానం దానిలో మార్పు ఉంటుంది. ఇళ్ళల్లో పూజించుకొనటంలో అనేక రూపాలలో ఈశ్వరుడు కనపడతాడు. పార్వతీతో,సంతానంతో కలిసి ఉంటున్నవి, పంచముఖ పరమేశ్వరునిది, త్రిశూలధారి, నటరాజు, ఇలా అనేక రూపాల్లో దర్శనమిస్తాడు.

**ప్రశ్న: మహాభారతంలో శివసహస్రనామాలు భీష్ముడు బోధించాడా? శ్రీకృష్ణుడు బోధించాడా?**

**సమాధానం:** శివసహస్రనామాలు ధర్మరాజుకు శ్రీకృష్ణుడు ఉపమన్యుడు తనకు చెప్పినట్లు చెప్పాడు. ఈ నామాలు బ్రహ్మదేవుని నుండి ఇంద్ర,మృత్యు,ఏకాదశ రుద్రుల ద్వారా తండ్రీమహర్షికి అందాయి. ఆయన ద్వారానే భూలోకానికి అందాయి. కాబట్టి తండీకృత సహస్రనామ స్థవరాజమని దాని పేరు.తండ్రి ఉపమన్యువుకు చెప్పగా ఆ ఉపమన్యుడు కృష్ణునకు బోధించినట్లే కనపడు తుంది. సంభాషణావిధానాలను అనుసరించి భారతంలో శివసహస్రనామాలు చెప్పినవి మన్యువు.శ్రోత కృష్ణుడు తనకు మన్యువు చెప్పిన విధానమే కృష్ణుడు చెప్పాడు తప్ప,ధర్మరాజుకు కృష్ణుడు ఉపదేశించలేదు.ఉపమన్యువే కృష్ణునకు ఉపదేశించినట్లుగా స్పష్టమవుతుంది. ఉపమన్యువు నాకు చెప్పిన నామాలు నీకు చెబుతున్నాను విను అని శ్రీకృష్ణుడు నామాలు ఉచ్చరిస్తే వక్త కృష్ణుడు ఏ వాడ ఆనామాలు ఉపమన్యువు కృష్ణునితో సంభాషణలు చెప్పినట్లే ఉంది. భీష్మకృష్ణులలో కృష్ణుడనే చెప్పవలసి ఉంటుంది.



## "అగ్నిసోమ ఉత్కృష్ట సోమయాగం మరియు పుత్రకాముష్ఠి" యాగము

పవిత్ర కృష్ణానదీ తీరంలో క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి దేవస్థానం బీచ్‌పల్లి సమక్షంలో శ్రౌత సవర్ధిని సభ భాగ్య నగరం, శ్రీఆంజనేయ బ్రాహ్మణ నిత్యాన్నదాన (దశ దిన సంవత్సరీక, ఆబ్దిక) సత్ర సమక్షంలో వనపర్తి జిల్లా బ్రాహ్మణ ప్రధాన భూమికతో ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లా బ్రాహ్మణ సమన్వయంతో 23-1-2017 మొదలు 28-1- 2017వరకు మాఘశుద్ధ పాడ్యమి వరకు **"అగ్నిష్టోమ ఉత్కృష్ట సోమయాగం మరియు పుత్రకాముష్ఠి"** యగము నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో మాడుగుల భవానీ శశిభూషణ శర్మ దంపతుల యాజమాన్యంలో మాడుగుల మాణిక్య జ్యోతిరప్తోర్యయామయాజీ పట్లూరి బ్రహ్మత్వంలో కేశవ అవధాని మత్తూరు ఆధ్వర్యంలో సత్రోపభాత్‌జోగుళేకర్ మహారాష్ట్ర వారు హెూతగా శ్రీధర్ జ్యోషి బీదర్,ఉద్గాతగా నరేంద్రకాప్రే అధ్యక్షతన శ్రౌతసంవర్ధినీ యాగపర్యవేక్షణలో ఇట్టి కార్యక్రమం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమనానికి దాదాపుగా 750 మంది జంటలు పుత్రకామేష్ఠి నిర్వహించి,ఎందరో మహానుభావుల సమక్షంలో యాగ ప్రసాదాన్ని దంపతులకు అదించడం జరిగింది. (ప్రతి గోపీకృష్ణ,వనపర్తి)

**పొరపాటు చేసి దానిని అంగీకరించడానికి ఇష్టపడనివారు ఎప్పుడూ కోపంగానే ఉంటాడు.**

# మహాశివరాత్రి సందర్భంగా ప్రకాశంజిల్లా త్రిపురాంతక మహాక్షేత్రంలో "అన్నదాన"నిమిత్తం "యజ్ఞోపవీతం పాఠకులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రమకోర్చి వసూలు చేసిన విరాళాల వివరాలు.

| | |
|---|---|
| శ్రీయం.వి.శ్రీనివాసరావు,హైదరాబాద్ | రూ.2,454.00 |
| శ్రీయస్.సాంబశివరావు,మెదక్ | రూ.2,000-00 |
| శ్రీపోతుకూచి రాధాకృష్ణమూర్తి,పెద్దపల్లి | రూ.1,160 -00 |
| డా॥ఆర్.యస్.కార్కానీ,సికింద్రాబాద్ | రూ.1,000-00 |
| శ్రీయస్.సోమేశ్వరరావు,మాచర్ల | రూ.2,000-00 |
| శ్రీపూజారి రమేష్ బాబు,గోమద్ధల | రూ.1,300-00 |
| శ్రీడి.వి.అవధానులు,హైదరాబాద్ | రూ.1,296-00 |
| శ్రీ ఏ.సుదర్శనరావు,హైదరాబాద్ | రూ.1,116 - 00 |
| శ్రీనేరెళ్ళ వెంకటరావు,విజయనగరం | రూ.0,400-00 |
| శ్రీఐలావర్ఝుల రామకృష్ణశాస్త్రి,బద్వేల్ | రూ.0,200-00 |
| శ్రీ యస్.రామశర్మ,మహబూబ్‌నగర్ | రూ.2,080-00 |
| శ్రీఏ.సత్యనారాయణ,నెల్లూరు | రూ.3,201-00 |
| శ్రీయన్.ఆర్.కె.శాస్త్రి,విజయవాడ | రూ.1,050-00 |
| శ్రీదావులూరి భవానీశంకర్,నెల్లూరు | రూ.2,200-00 |
| శ్రీవి,సుబ్రహ్మణ్యం,హైదరాబాద్ | రూ.1,116 - 00 |
| శ్రీడా॥బి.సూర్యనారాయణ,వెంకటగిరి | రూ.2,800-00 |
| శ్రీఆర్.వి.వెంకటరత్నం,అమ్మనబ్రోలు,ప్రకాశంజిల్లా | రూ.1,100 -00 |
| శ్రీయన్.యస్.ఆర్.కె.దుర్గాప్రసాద్,హైదరాబాద్ | రూ.0,510-00 |
| శ్రీతోటపల్లి ప్రసాద్,మార్కాపురం | రూ.0,200-00 |
| శ్రీజెమ్మలమడక సేతురామయ్య,మచిలీపట్నం | రూ.0,333-00 |
| శ్రీమతి జగర్లపూడి భాగ్యలక్ష్మి,కర్నూలు | రూ. 1,116- 00 |
| శ్రీడా॥జి.మురళీకృష్ణ,ఒంగోలు | రూ.3,336-00 |
| శ్రీనైషధం వెంకట సూర్యసుబ్బారావు,హైదరాబాద్ | రూ.1,100 - 00 |
| శ్రీఆలూరి వెంకట రామాంజనేయులు,సత్తెనపల్లి | రూ.1,700-00 |
| శ్రీకోపర్తి సాంబశివరావు,విజయవాడ | రూ.0,560-00 |
| శ్రీటి.రామలింగేశ్వరుడు,నెల్లూరు | రూ.0,500-00 |
| శ్రీబి.రామచంద్రమూర్తి,మల్కజ్‌గిరి,మెదక్‌జిల్లా | రూ.1,005-00 |
| శ్రీయస్.శ్యామప్రసాదరావు,కొండారెడ్డిపల్లి,ప్రకాశంజిల్లా | రూ.0,835-00 |
| శ్రీబి.శంకరనారాయణశర్మ,అనంతపురం | రూ.2,500-00 |
| శ్రీయన్.జగదీశ్వరరావు,శ్రీసాయిసతీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా | రూ.2,000-00 |
| శ్రీకె.కామేశ్వరరావు,బండారులంక,తూ.గో.జిల్లా | రూ.0,800-00 |
| శ్రీబి.హెచ్.వి.రాధాకృష్ణ,ఇబ్రహీం పట్నం,కృష్ణాజిల్లా | రూ.7,000-00 |
| శ్రీజి.నాగభూషణరావు,కడప | రూ.1,860-00 |
| శ్రీఏ.పురుషోత్తం,తిరుపతి | రూ.1,000-00 |
| శ్రీసి.హెచ్.యల్.యన్.శర్మ,హైదరాబాద్ | రూ.3,640-00 |
| శ్రీనడిమిపల్లి వెంకట సుబ్బయ్య,కలవళ్ళ,ప్రకాశం | రూ.1,282-00 |
| శ్రీభువనగరి రాధాకృష్ణమూర్తి,వినుకొండ | రూ.0,550-00 |
| శ్రీయం.సుబ్రహ్మణ్యం,శ్రీశైలం | రూ.2,521-00 |
| శ్రీఏ.అనంత వెంకట మాలకొండేశ్వరరావు,నెల్లూరు | రూ.1,800-00 |
| శ్రీ వావిలాల సుబ్రహ్మణ్యశర్మ,సంతనూతలపాడు,ప్రకాశం | రూ.0,700-00 |
| శ్రీవైద్యుల కేశవయ్యశర్మ,చిన్నమండేల,కడపజిల్లా | రూ.4,720-00 |
| శ్రీవి.వి.ఆర్.పి.సూర్యరావు,అచ్యుతాపురం,ప.గో.జిల్లా | రూ.0,638-00 |
| శ్రీవెల్లాల ఉమామహేశ్వరశర్మ,అనంతపురం | రూ.1,200-00 |
| శ్రీవి.శ్రీధర్,పుగనూరు,చిత్తూరుజిల్లా | రూ.2,301-00 |
| శ్రీపి.రామచంద్రరావు,నెల్లూరు | రూ.2,769-00 |
| శ్రీసి.మురళీధరరావు,బెంగుళూరు | రూ. 2000-00 |
| శ్రీచిత్రపుశ్రీరామకృష్ణ,ఏలూరు | రూ.1,000-00 |
| శ్రీమతిసోమంచి పద్మిని,మందస,శ్రీకాకుళంజిల్లా | రూ.1,150-00 |
| శ్రీకె.వి.యస్.ఆర్.ప్రసాదరావు,గుంటూరు | రూ.1,400.00 |
| శ్రీకొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి, | రూ. 2,133-00 |
| శ్రీడా॥ యన్.వి.బి.రామారావు,భీమవరం | రూ. 1,867-00 |





**గమనిక:-** యజ్ఞోపవీతం పత్రిక పాఠకులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రమకోర్చి శివరాత్రి అన్నదానానికై విరాళాలు పంపినందుకు కృతజ్ఞతలు. శ్రీత్రిపురాంతకేశ్వరుడు,శ్రీమత్ బాలత్రిపురసందరీ దేవి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని, మీకు,కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యఐశ్వర్యాలు కలుగజేయాలని మనసారా ప్రార్ధిస్తున్నాము. -సంపాదకులు

గమనిక-2.ఇంకా మాకు విరాళాల పుస్తకాలు ఇప్పటివరకు పంపలేనివారు వారు తిరిగి విరాశాల పుస్తకాలు ఆర్డినరీ పోస్టులో నైనా పంపవచ్చును. ఆడిట్ నిమిత్తం రశీదు పుస్తకాలన్నీ మాకు తిరిగి చేరవలసి వుంది. విరాళాలు వసూలు చేయనివారు కూడా తమకు పంపిన విరాళాల పుస్తకం తిరిగి వెంటనే పంపవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము.మిమ్మల్ని ఇబ్బంది పెట్టివుంటే మమ్ము మన్నించప్రార్ధన.

గమనిక-3,ఈ విరాళాలు ఇప్పటి వరకు (మార్చి3వ తేదీ వరకు) మాకార్యాలయానికి అందిన విరాళాలు మాత్రమే. తర్వాత వచ్చే విరాళాలు వచ్చేనెలలో ప్రచురింపబడతాయి గమనించగలరు.

మహాశివరాత్రి విరాళాలు రూ.500/-కు పైగా పంపించిన దాతలకు శ్రీత్రిపురాంతకేశ్వరుని,శ్రీమత్ బాల త్రిపురసుందరీదేవి మల్టీకలర్ ఫోటోను,విబూది,కుంకుమ,ప్రసాదం డి.టి.డి.సి. కొరియర్ / రిజిష్టర్ పోస్ట్ ద్వారా మార్చి రెండు/మూడు వారాల్లో పంపగలం.

క్రోధానికి అసలు మందు ఆలశ్యం చేయడమే.




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## పంచవటి

**శ్రీ**మద్రామాయణంలో పాత్రలే గాదు ప్రదేశాలు గూడా అత్యంత కీలకమైనవను తెలుపుటలో **"పంచవటి"** అనే ప్రాంతము చాలా ముఖ్యమైనదిగా చెప్పవచ్చును. శ్రీరాముడు పితృవాక్యాపాలకుడై సీతాలక్ష్మణులతో వనవాసం గడుప నిశ్చయించుకొనె, నారవస్త్రములు ధరించి గంగానదితీరం దాటి దండకారణ్యములోనికి ప్రవేశిస్తాడు. ఇది గోదావరీ నదుతీరములోని సుందరమగు స్ధలము. నివాసయోగ్యమను మంచిస్ధలమును ఈనదీతీరంలో ఐదు మర్రి వృక్షాలు గల్గి,అందమగు వృక్షజాతులు,పుష్పఫల సంయితములు,నిర్మల జలాలు గల సరస్సులు,గల గలపారె గోదావరి నదీ తీరములో,సమున్నతమగు ప్రదేశంలో కుటీరం నిర్మించుకొని నివసించసాగెను.

ఈ పంచవటిలో ఉన్నప్పుడే శూర్పణఖ రామలక్ష్మణులను తొలిసారి చూడటం,చూడటమే తటవుగా వారిని మోహించటం,తన కోరికను తీర్చమని అడిగి అభాసుపాలు కావటం వంటి మహత్తర సంఘటనకిది పురుడుపోసిన ప్రాంతం. శూర్పణఖతో రామలక్ష్మణులు సరసమాడ పోతారు. అదె విరసంగా మారి సీతనే మింగపోవగా లక్ష్మణుడు కోపించి ఆ రాక్షసి ముక్కు,చెవులుకోసి విడిచి పెట్టెను.

అంతట ఆ రాక్షసస్త్రీ రావణుని చెల్లెలు కావటం,రామునిపై పగ, సీత ఎడల ఆక్రోశం వలన తనవారగు ఖరదూషణాదులకు తన అవమానం చెప్ని వారిని రాముడిపైకి యుద్ధానికి పురి కొల్పెను. వారు వీచక్షరహితులై రాక్షస బల గర్వముతో శ్రీరాముడిపై దండయాత్ర చేసిరి. ఆ జనస్ధానంలో శ్రీరాముడొక్కడే పద్నాలుగు వేల మంది రాక్షసులను సంహరించెను. తన పన్నాగం ఇక్కడ ఫలించలేదని,శూర్పణఖ రావణాసురుని ఆశ్రయిచెను.

లంకకు చేరి అన్నా! నీ చెల్లెలిని నొక మానవాధముడు అవమానించాడు. నీవు రాక్షస కులానికి చక్రవర్తివి,నీ పరాక్రమానికి దేవతలు సైతము భయపడినవారె. రామలక్ష్మణునే నరులు నిన్ను,నీ అనుచర మార్గమగు ఖరధూషణాదులను సంహరించారు. ఇది మన రాక్షస కులానికిది తీవ్రమగు అవమానం. పైగా అక్కడొక అందాల రాశి గలదు. ఆమె జానకీదేవి. ఆమె నీకు తగినది. నీవు ఎవరైనా సరే ఆమెనపహరించి తేవాలి" అని దుర్బోధ చేసెను. రావణుడు తన మంత్రి మండలిని పిలిచి సలహా కోరాడు. వాళ్ళల్లో ప్రకంనుడనే వాడు వెంటనే ఆమెనపహరించి తీసుకురమ్మని, ప్రస్తుతం శ్రీరాముడితో యుద్ధం చేయుట మంచిది కాదని, మాయోపాయముతో అతడి భార్యనపహరించిన,పరోక్షంగా భార్యావియోగంతో రాముగు కృంగి కృశించగలడని ఉపాయం చెప్పెను. దానిని అమలు పరచటంలో మూర్ఖుడు,బలవంతుడు,ఎవరిమాట విననివాడు,తనకు తోచిన దానినే అమలు పరుచువాడు, కామమోహితుడైన రావణుడు సీతాపహరణపై **"పంచవటి"** స్ధలాన్ని నిర్ణయించుకొనెను. అపహరణకై పధక రచన చేసుకొనెను. మారీచుడిని మాయ లేడిగ మారి సీతాదేవి మనసు దోచెను. భార్య కోరిక తీర్చగానికై,తమ్ముడిది రాక్షస మాయ అన్నయ్యా! అని వారించినా వినకే అరణ్య అంతర్భాగానికి శ్రీరాముడు చేరెను. కుత్యితుడై రాక్షసుడు హా సీతా! హా లక్ష్మణ అని మారీచుడు అరవటం,అతని మరణానికి చివరి ఘట్టం అక్కడే జరిగెను. సీతను రావణుడు మాయాస్వరూపం అయి ఆకర్షించి అపహరించెను. కోరి సీతమ్మ కష్టాలు పాలైన చోటిది. పంచవటిదిలో రావణుడు సుఖంగా వున్న చోటు.సీతా వియోగం తో బాధపడిన చోటు. సుఖదు:ఖాలకు నిలయమగు ప్రాంత మది. రావణ సంహారానికి నాందిపలికిన ప్రాంతబిది. అందుకే రామాయణంలో **"పంచవటి"** చాలా ప్రాముఖ్యత గల్గిన ప్రాంతం.సంఘటనా స్ధలం ఇది.

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:........................................................

ఊరు:........................................................

మీప్రశ్న:....................................................

.................................................................

.................................................................

పంపినవారి సంతకము.

**మనిషిని కుంగదీసి చంపేది పని కాదు.దిగులు.**



# జ్యోతిర్మార్గదర్శిని

– జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
డా॥ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), పి.హెచ్.డి.,

***సి.హెచ్.హృషీకేశవరావు,అద్దంకి***

ప్రశ్న: నాజాతకంలో కాలసర్పదోషం ఉందా? సరైన వృత్తిని నిర్ణయించగలరు.పరిష్కారమార్గాలు తెలుపగలరు-

***జవాబు:*** మీరు పుష్యమి నక్షత్రల-2వ పాదం,కర్కాటక రాశి మరియు కర్కాటక లఘ్నంలో జన్మించారు. మీకు ఆగ్నేయ **"అపసవ్య కాల సర్ప దోషం"** కలదు. ప్రస్థుతం కేతు గ్రహ మహాదశలో శనిగ్రహ అంతర్ధశ జరుగుచున్నది. మానసిక ఒత్తిడి ఉద్యోగంలో మాటపడుట,ధనము విపరీతంగా ఖర్చు అగును. మీరు రియల్ ఎస్టేట్ (బ్రోకరేజ్,(మధ్యవర్తిత్వం)వంటి వృత్తి అనుకూలించును.అలాగే డాక్యుమెంట్ రైటర్‌గా కొనసాగించిన మంచి ఫలితముండును.

ఈ క్రింది శ్లోకమును ప్రతిరోజూ చదివిన శీఘ్రంగా శుభఫలితములు పొందగలరు.

*శో॥ సర్పాక్షి జాతో నంగశ్చ*
*కర్మవాశ్యుద్భవ స్తథా ।*
*ఉపాంతే కీర్తిదశ్చైవ*
*సప్తమే కలహప్రద: ॥*– వీలైనంత జపము చెసుకున్నచో కేతు గ్రహ అనుగ్రహం సిద్ధిస్తుంది.

# పాకిస్థాన్ లోని ఈ 4నగరాలను శ్రీరాముని పుత్రులు కట్టించారట! అవేమిటో తెలుసుకుందాం మరి.

**పా**కిస్థాన్ లోని ప్రధాన నగరాలైన వాటిలో నాలుగు నగరాలను శ్రీరాముని తనయులైన లవ, కుశలు,భరతుని కుమారులైన తక్షుడు,పుష్కరుడు కట్టించారట. అప్పట్లో ఈ నగరాలు నగరాలు కూడా కట్టించిన వారి పేరు మీదుగానే ఉండేవట.కాలక్రమేణా వాటి పేర్లలో మార్పులు సంభవించాయట. మార్పులోచ్చినప్పటికీ వాటి పేర్లు ఒరిజినల్ పేర్లకు దగ్గరగా ఉండడం విశేషం.

**ఖాసూర్:** దీని అసలు పేరు **కుశేపురం**.దీనిని **శ్రీరాముడి పెద్ద కుమారుడు కుశుడు కట్టించాడు**. అతని పేరు మీదుగానే ఈ నగరానికి **కుశపురం** వచ్చింది. తర్వాత ఖాసూర్‌గా రూపాంతరం చెందింది.

**లాహోర్:** దీని అసలు పేరు **లవపురం**.దీనిని **శ్రీరాముడి చిన్న కుమారుడు లవుడు కట్టించాడు.** అతని పేరు మీదుగానే లవపురం వచ్చింది. **లవపురం కాస్త..లాహోర్‌గా రూపాంతరం చెందింది.**


పెషావర్: దీని అసలు పేరు **పుష్కలావతి/పురుషపురం**...దీనిని **శ్రీరాముని తమ్ముడైన భరతుని రెండవ కొడుకు పుష్కరుడు** నిర్మించాడు. కాలక్రమేణా పురుషపురం కాస్త పెషావర్‌గా మారిపోయింది.

తక్షశిల: దీనిని శ్రీరాముని తమ్ముడైన భరతుని పెద్ద కుమారుడు తక్షుడు నిర్మించాడు.కాక్రమంగా తక్షుల కాస్తా,తక్షశిలగా మారిపోయింది.

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని**
**తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**




# ఏకనాథుని వృత్తాంతం

– శ్రీ ముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,హైదరాబాద్

ఏకనాథుని వృత్తాంతం- తల్లిఒడిలోనికి . . .
మా అమ్మ పుట్టిల్లు భీమానది తీరంలోని పండరీపురం.
రుక్మిణి విఠలులు మా తల్లితండ్రులు
పుండరీకుడు నాసోదరుడు
అతని కీర్తనేమని పొగడుదును ?
చంద్రభాగానది నా తోబుట్టువు
ఆమె పాపపరిహారం చేసే పుణ్య స్వరూపిణి
జనార్ధనుని శిష్యుణ్ణయిన నేను పండరిని శరణుజొచ్చెను"అని వ్రాసాడు ఏకనాథుడు.

ఏకానథుడు జన్మించినది గోదావవరీ తీరంలోని అపరకాశీ అని పిలువబడే పైఠాన్ (ప్రతిష్టానపురం). గోదావరిని సాయిబాబా గంగా అని పిలిచేవారు. పేర్లు వేరైనా నదులన్నీ గంగలే.

ఏకనాథుని జీవితం అనేక నదులతో కలిసిన సంఘటనలతో ఉంటుంది.

ఒకరోజు ఏకనాథుడు గోదావరిలో స్నానంచేస్తూ వస్తుండగా,రేవు గట్టున ఉన్న ఒకడు ఏకనాథునిపై ఉమ్మి వేస్తాడు. కోపమంటే తెలియని ఏకనాథుడు మరలా స్నానం చేసి వస్తుండగా ఆ వ్యక్తి మరలా ఉమ్మివేస్తాడు. మరలా ఏక నాథుడు కోపగించుకోకుండా గోదావరిలో మరలా స్నానం చేసివస్తాడు. ఇలా 108 పర్యాయములు ఉమ్మివేసినట్లు తెలుస్తుంది. అవతల వ్యక్తిని గూర్చి ఒక పరుషవాక్యం పలకలేదు ఏకనాథుడు. ముందుగా అవతలివ్యక్తికి ఆశ్చ ర్యాన్ని, రాను రానూ పశ్చాత్తాపాన్ని కలలిగింప చేసింది.

మీవంటి సాధుపుంగవునిపట్ల అనుచితంగా ప్రవర్తించాను.నా దుశ్చర్యను క్షమించండి అంటూ ఆ వ్యక్తి ఏకనాథుని వేడుకున్నాడు. ఏకనాథుడు తప్పు నీది కాదు,నీ వల్ల 108సార్లు గోదావరిలో స్నానంచేసే భాగ్యం కలిగింది. కాబట్టి నేనే నీకు ఋణపడి ఉన్నాను. ఎవరినీ అవమానిం చకు. నిరంతరం భగవన్నామ స్మరణ చేస్తూ, జీవితాన్ని సార్ధకం చేసుకో అన్నాడు.అవతల వ్యక్తి సజ్జనుడైనాడు. సాయినా థుడు బోధించే శ్రద్ధా,సబూరీలలో సబూరికి ఉదాహరణ ఇంత కంటే ఏమి జరుగుతుంది.

భగవద్గీతను జ్ఞానేశ్వరుడు విపులీకరించి వ్రాసినట్లు ఏకనాథుడు మహాభాగవతంలోని 11వ స్కంథమును విపులీ కరించి,వ్రాయసాగాడు. తర్వాత కాశీలోని విద్వాంసుల ఆమో దానికై వ్రాతప్రతిని శిష్యునికి ఇచ్చి పంపాడు కూడా. మహంత్



సంస్కృతంను మరాఠీలో వ్రాసి మయిల పరచుచున్న ఏకనాథుని అక్కడకు పిలిపిం చాడు. ఏకనాథుని చూస్తే తన కనులు మైల పడతాయని అడ్డుగా తెర కట్టి పామర జనులు మాట్లాడే భాషలో ఉత్కృష్ట పురాణం వ్రాసి అపవిత్రం చేసావు,వ్రాతప్రతిని సకల జనులు చూచుచుండగా గంగలో పార వేయుమని తీర్పునిచ్చాడు. మహంత్ ఆజ్ఞ తిరుగులేనిది. ఏకనాథుడు తన రచనతో గంగను చేరాడు. అధికారులు గంగలో పారవేశారు. ఏకనాథుడు అమ్మా! భాగీరధీ! నా అమాయకత్వంలో అర్థతలేని ఈ కావ్యాన్ని వ్రాశాను. ఈ గ్రంథం నిన్ను కూడా కల్మషమొనరిస్తుందో నని భీతిచెందుతున్నాను అని అశృధారలు కార్చాడు.

నది నుండి గ్రంథభాగాలు అన్నీ పైకిలేచాయి. గంగ ఆగ్రంథములను చేతపట్టుకొని ఏకనాథునికి ఇచ్చి, ఏకనాథా! ఈ దినము సుధినం నీ గ్రంథం నాలో గ్రుంకులిడి నన్నాగదంలో ముంచి నది. ఇదిగో నీ భాగవత గ్రంథరాజం,ఈ అవనిలో సూర్యచంద్రాదులు ప్రకాశించునంతకాలం ఈ పవిత్ర గ్రంథము ముముక్షువులకు మార్గ దర్శకంగా ఉంటుందని దీవించింది. మహంత్ ఏకనాథుని శాసించ గలడు గానీ, గంగను కాదుగదా! మహంత్ ఆమోదించినాడు. ఇంక తన తప్పును గ్రహించినాడు.ఏకనాథుని ఏనుగుపై ఊరేగించుటకు ఏర్పాట్లు జరిపించాడు. నేను ఏనుగునెక్కి,మీరు నడిచి రావడం నేను చూడలేను. ఊరేగింపదలచుకుంటే గ్రంథాన్ని ఊరేగించండి.అని మహంతుని కోరాడు ఏకనాథుడు. మహంతు సంతసించి అలానే చేశాడు.

ఏకనాథుడు రచించిన మరొక రసవత్తరమైన కావ్యం **"భావార్థరామాయణం"** ఇదియునూ మరాఠీ భాషలోఉన్న గ్రంథ రాజం. అందులోని ఒక విషయం. రామాయణంలో గుహుడు గంగతో రాముని పాదాలు కడుగుతున్నపుడు ఆహా! నేను,నా పుట్టింటికి వచ్చినట్లు ఉన్నదని గంగ భావించినది.(విష్ణు పాదాల నుండే గంగ పుట్టినట్లు గాధ ఉన్నది కదా!) – సావిత్రీభాయి కనోల్కర్.

ఇక భావార్థ రామాయణంలోని మరొక ఘట్టం. ఉదయాన్నే త్రివేణీ సంగమాన్ని చేరుకున్నారు సీతారామలక్ష్మణుడు, త్రివేణిలో వారిని చూచినపుడు శ్రీరాముడు చరణాలను తాకాలని గంగ మనసు ఉరకలు వేసింది. శ్రీరామ చరణాలు స్పృశించిన నా భాగ్యం అపారమంది గంగ. యమున నేను అత్యంత పావనమైనాను అన్నది.

మిగతా ప్రక్కపేజీలో . . .

26వ పేజీ తరువాయి . ..

సరస్వతి నేను ధన్యురాలను అన్నది. శ్రీరామచరణాలను తాకడం వల్ల మేము ముగ్గురం సనాధలమైనామని త్రివేణి ఆనందించింది. –(శ్రీమతి మిర్యాల విమలాశర్మ)

ఆనదీమ తల్లుల హృదయం అంతరంగం ఏకనాథునికి గాక, మరెవరికి అవగతం అవగలదు.అంతేకాదు. .

ఏకనాథుడు జన్మించిన పైఠాన్‌లోని గోదావరి కూడా పరమపావనమైనది. ధన్యురాలైనానని ఆనందించి యుంటుంది. ఎందుకంటే శ్రీరామచంద్రుడు ఒకేసారి ఆ గంగ, యమున, సరస్వతుల వద్దకు వెళ్ళాడు.  పైఠాన్‌లో గోదావరి వద్దకు ఒక రోజు ,రెండు రోజులు కాదు. 12సంవత్సరాలు,కావడిని భుజాన వేసుకుని, శ్రీఖండ్య అనే పేరుతో పాండురంగడే మారు వేషంతో,ఆ పవిత్ర జలాలను్స్పర్శించి,బిందెలలో జలాలను ఏకనాథుని గృహంలోనికి తెచ్చి ఇచ్చేవాడు.అలా 12 సంవత్సరాలు ఆ పుణ్యమాత పొందిన అదృష్టం ఏ నదీమ తల్లికి దక్కేను?

ఒకసారి ఏకనాథుడు శిష్యులతో గంగాజలాన్ని రామేశ్వరానికి తీసుకొని పోతున్నాడు. ఆనాడు భూమి ఒక కొలిమిలా మండిపోతుంది. దారిలో ఒక గాడిద ఎండవేడిమికి తట్టుకోలేక పడి ఉన్నది. గాడిద దయనీయస్థితికి చలించిపోయాడు ఏకనాథుడు. వెంటనే తన వద్ద ఉన్న నీటిని గాడిద నోట్లో పోసాడు. ఇదేమిటి స్వామి అని శిష్యులు అడిగితే నాకు ఈ గాడిదయే రామేశ్వరము అని ఏకనాథుడఋ. రామేశ్వరుడిని ప్రత్యక్షంగా దర్శిస్తున్నంత ఆనందంతో ...

ఏకనాథుని ప్రవచనాలను గోదావరి మాత మారు రూపంలో వచ్చి వినేది. ఇంకా అదృశ్య రూపునిగి వచ్చి వినేది. ఆ తల్లి కొరకు ఒక ప్రత్యేక స్ధానం ఉంచేవారు ఏకనాథభక్తులు. ఇలా నదీమ తల్లులతో పరమపావమన లౌకిక జీవనం సాగించేవారు. ఇక కనుమరుగు అవదలచుకున్నాడు ఏకనాథుడు. తిథిని తెలిపాడు. పాల్గుణ బహుళ షష్ఠి,ఆ తిథినే ఆయన కావాలని స్వఛ్ఛంధ మరణంకోసం ఎన్నుకున్నాడా? అనిపిస్తుంది. పాల్గుణ షష్ఠినాడే తన గురువైన జనార్ధనుడు జన్మించాడు.

ఆ పాల్గుణ షష్ఠినాడే తన గురువుకు దత్తసాక్షాత్కారం లభించింది. ఆ పాల్గుణ షష్ఠినాడే తన గురువు ఆశీర్వాదం పొందినది. ఆ పాల్గుణ షష్టినాడే తన గురువు దత్త అనుగ్రహం కలిగించినది. ఆ పాల్గుణ షష్ఠినాడే తన గురువు జనార్ధనస్వామి శరీరాన్ని విడిచినది.

అంతటి పవిత్ర దినం కనుకనే ఏకనాథుడు జల నిమజ్జనమై తన తల్లి (గోదావరి మాత) ఒడిలో చేరాడు. ఆ గురుశిష్యులను ఆనాడైనా స్మరింతుము గాక!,వారి దీవెనలు పొందుదుము గాక!!

# బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక



వీరేశ్వరరావును సత్కరిస్తున్న వేదిక నిర్వాహకులు

రాజమహేంద్రవరం: బొమ్మూరి వెంకటగిరి కొండపై వెంకటేశ్వరస్వామి దేవస్ధానంలో ఫిబ్రవరి 19వ తేదీన శ్రీబాల గాయత్రి బ్రాహ్మణ వధూవరుల సమాచారకేంద్రం ఆధ్వర్యంలో వధూవరుల పరిచయవేదిక నిర్వహించారు..జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 120మంది తల్లితండ్రుల పాల్గొన్నారు.ఈ వేదికలో 6జంటలు సంబంధాలు కుదుర్చుకున్నారని ఆర్గనైజర్ యం.యస్.వి.సూర్యనారాయణ మూర్తి ,ఆలయ అర్చకులు శ్రీకృష్ణపరమాత్మ తెలిపారు. అనంతరం సమాచార కేంద్రం ఛైర్మన్ దువ్వూరి వీరేశ్వరరావవును సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులు అనవెళ్ళరామం,యం.శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నాం



# వెంకటగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్‌కు సన్మానం

వెంకటగిరి బ్రాహ్మణ సంఘ సభ్యులు అర్చకం కిషోర్‌కుమార్ వెంకటగిరి నియోజకవర్గ బ్రాహ్మణ కార్పోరేషన్ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా వెంకటగిరి బ్రాహ్మణ సేవా సంఘం ఫిబ్రవరి 26వతేదీన ఘనంగా సన్మానించింది. కోఆర్డినేటర్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ పథకాల గురించి వివరించారు. క్రెడిట్ సొసైటీలో సభ్యత్వంతీసుకోవాలని ఆయన కోరారు. రెండువేల మంది సభ్యులు వుంటే కో ఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేయబడుతుందని  ఆయన అన్నారు. సొసైటీ రుణాలు పొందుటకు సభ్యత్వం తప్పని సరి అని ఆయన అన్నారు. ఆ సమావేశంలో సంఘ అధ్యక్షులు అవధానం శరవణ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీమతి  సుజాత,జె.వి.యస్.శాస్త్రితదితరులు  ప్రసంగించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ సేవలను సభ్యులందరూ ప్రచారం చేసి,కార్పొరేషన్ అభివృద్ధిఖి కృషిచేయగలమని వక్తలు తెలిపారు.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**దేవాలయంలో విగ్రహం నుండి తీసి ఇచ్చిన దండలు మనం ధరించవచ్చా? ఏమి చేయాలి?**

***జవాబు:*** దేవునికి అలంకరించిన వస్తువులు పవిత్రమయినవి. వాటిని చాలా గౌరవప్రదంగా చూడాలి అనేది మన సంస్కృతి, బ్రహ్మాండపురాణంలో శ్రీహరి యొక్క ధారణ మాలను దుర్వాస మహర్షి యివ్వగా ఆయన దానిని గౌరవంగా తలమీద పెట్టుకొని చాలా గౌరవించారు. అయితే ఆయన ఆ మాలను ఇంద్రునికి ఇవ్వగా ఇంద్రుడు దానిని ఐరావతం మీద పెట్టారు.అది అప హాస్య ధోరణిగా జరిగిన కారణంగానే ఇంద్రుడు భండాసురుని వలన రాజ్యం కోల్పోయారు.అందువలన ముఖ్యంగా అందరూ తెలుసుకోవలసిన విషయం దేవుడికి ఒకసారి ధరింప చేయబడిన వస్తువు అతి పవిత్రమయిన గొప్ప వస్తువు.పవిత్రతను దృష్టిలో ఉంచుకొని దేవాలయంలో విగ్రహం నుండి తీసి యిచ్చి వస్తువులు,దండలు వంటి వాటిని పవిత్రమయిన ప్రదేశంలో వుండాలి. గుమ్మాలకు తగిలిస్తే పూరేకులు రాలినప్పుడు వాటిని తొక్కితే అది దోషము.అందువలన ఎవరూ తొక్కకుండా వుండే పవిత్రమయిన ప్రదేశాలలో వుంచాలి. అంతేకాకుండా వాటిని మనం ధరించే విషయంలో మనం ధరించదగ్గ స్థాయిల వారమా? కాదా! అనేది మనమే ఆలోచించాలి. పవిత్రమయిన దేవుని ధారణామాలు విగ్రహం నుండి తీసి మనం ధరించడం దేవాలయ ఆగమ శాస్త్ర పండితుల ద్వారా తెలుసుకోవడం మంచిది. యిలా చేయడం అనేది అందరూ ఈ మధ్యన కొత్తగా ప్రారంభించిన అంశము. నేడు పెద్దలందరూ వాహనాలు పూజ చేయించుకుంటూ అమ్మవారి మెడలో మాలను తీసుకొని వాహనంకు తగిలిస్తున్నారు. ఇంద్రుడు బ్రహ్మాండ పురాణంలో ఈ విధంగానే రాజ్యం పోగోట్టుకున్నట్లుగా కథ ఉన్నది కదా! మరి గమనించండి.

**ప్రశ్న: నవరత్నాలు ధారణ జాతక రీత్యాబలహీన గ్రహముల విషయంగా ధరింపవలెనా?లేక బలముగా వున్న గ్రహముల విషయంగా ధరింపవలెనా? నిర్ణయం ఎట్లు?**

***జవాబు:*** జాతకరీత్యా జన్మలఘ్నం నుండి అనుకూలించే గ్రహమా?కాదా? తెలుసుకోవాలి. తొమ్మిది గ్రహములు అవి యిచ్చు కారకత్వములు అందరికీ అవసరమే. అయితే అవి పాలించే భావముల ప్రకారం మంచి చేయు గ్రహమా? లేక చెడు చేయు గ్రహమా? అనేవి భావ ఆధిపత్యం ప్రకారం మంచి చేయుగ్రహములకు సంబంధించిన గ్రహముల జాతిరాళ్ళు ధరించరాదు. మంచి చేయు గ్రహములు బలహీనమయిననూ,బలముగ వున్ననూ ఆ గ్రహ సంబంధమయిన జాతిరాళ్ళు ధరింపవచ్చును. జాతిరాయి ధారణతో గ్రహముకు బలం పెరుగుతుంది. మంచి గ్రహమునకు బలము పెరిగితే మంచి ఫలితము. ఉదాహరణకు షష్ఠ,అష్టమ స్థానముల యొక్క ఆధిపత్యములు వచ్చిన గ్రహముల యొక్క జాతిరాళ్ళు ధరించడం మంచిది కాదు. ఈ స్థానముల యందు ఉన్న గ్రహముల సంబంధమయిన గ్రహములు రాళ్ళు కూడా ధరించరాదు. ఒకవేళ నవరత్నములు అన్నీ కలిపి ధరింప దలచిన ఎడల అందు అన్ని గ్రహములు అనుకూల స్థాయి ఫలితములనే యిచ్చును. నడుచుచున్న దశను అనుసరించి రత్న నిర్ధారణ మరియు జన్మనక్షత్రము ప్రకారము రత్న నిర్ధారణ వంటివి వున్నాయి. వాటి విషయంలో కూడా ఆయా గ్రహములు లగ్నాత్ మంచి ఆధిపత్యము,మంచి స్థానము కలిగి వున్నవా! లేదా! అనునవి చూసి ధరింపవలెను. చెడు స్థానముల ఆధిపత్యము వచ్చిన గ్రహముల యొక్క రత్నధారణ ద్వారా గ్రహమునకు బలము పెరిగి చెడు ఫలితము పెంచును.

***సూచన:***- సౌభాగ్యవృద్ధి విషయంలో ఆడవారు పగడము, ముత్యము, నల్లపూస,రత్నము (వజ్రము) ధరించవలెను. అనెడి వైదీక సాంప్రదాయం వున్నది.ఆ విషయంలో జాతకములు చూచుట తప్పు. భర్తృ ఆకర్షణ,సౌభాగ్య వృద్ధి చేయు లక్షణములు ఈ రాళ్ళకు వున్నవి.

**ప్రశ్న: నరఘోర యంత్రములు,నరఘోష ప్రభావములు నిజంగా వుంటాయా? నరఘోష అంటే ఏమిటి?**

***జవాబు:*** నరఘోష అనేది జీవిత ప్రధాన అంశములను మార్పు చేయలేదు.అయితే మానవులకు నరఘోష వలన ఇబ్బందులు రాగలవు అనుటలో సందేహంలేదు.వృద్ధిగా వున్న అంశములు చూచి యితరులు అతిగా సంభాషించెదరు. దుష్టభావతో చూచెదరు. అనుకూలంగా సంభాషించిననూ,దుష్టభావనతో చూచిననూ ఆ అంశమును చేయు వారలకు అడ్డంకులు రావడం,వారి పనికి కావలసినన వనరులు లభింపకపోవటం,వారి యొక్క లక్ష్యచేదనలో శారీరక ప్రతిబంధకాలు రావడం వంటివి జరుగుతుంటాయి. యిటువంటి నరఘోష ప్రభావం మార్పు చేయుటకు యితరుల దృష్టి మరల్చుటకుగాను **నరఘోష యంత్రములు** తయారు చేయబడినవి. వీటిని ధరించుట వలన నరుల దిష్ఠి మరలి వారికి సంబంధించిన చర్చలు వేరే అంశాలపై సాగే అవకాశం వుంటుంది. అందువలన మన యొక్క ప్రతి కార్యము అవరోధ రహితములుగా ప్రశాంతంగా సాగుతాయి. నరఘోష మార్పునకు యంత్రములే కాక, ఇతర సాధనములు కూడా ఉంటాయి.

**విద్యార్థులకు బోధించడం మాత్రమే విద్యకాదు.ప్రవర్తనా విధానాన్నే నేర్పడం కూడా విద్యే.**

మహిళా పేజి

# ఒక నిమ్మకాయ తీసుకొని నాలుగుముక్కలుగా కోసి. . .


ఒక నిమ్మకాయను కొన్ని ముక్కలుగా కట్ చేసి ఒక కప్పులో తీసుకొని దానిమీద ఉప్పును చిలకరించి పెట్టాలి. నిద్రపోవడానికి ముందు ఈ నిమ్మ ముక్కలను పడుకొనేగదిలో ఎక్కడో ఒకచోట మంచానికి దగ్గరలో ఉంచితే సరిపోతుంది. ఇలా చేస్తే చాలా అనూహ్యమైన ప్రయోజనాలెన్నో పొందుతారు. అవేంటో క్రింద తెలుసుకున్నాం-

**1.**నిమ్మరసం నుంచి వచ్చే వాసనలో యాంటీబాక్టీరియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. శ్వాసనాళాల సమస్యల వల్ల నిద్ర సరిగ్గా పట్టకపోతే పడక గదిలో నిమ్మముక్కలు పెట్టడం వల్ల నాజల్ ఫ్రీ అవుతుంది. బాగా నిద్ర పడుతుంది.

**2.**నిమ్మరసంలోని సువాసన ట్రస్‌ను తగ్గిస్తుంది. నిద్రకు ముందు శరీరం,మనసు రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. బాగా నిద్రపట్టడానికి సహాయపడుతుంది. అందుకే నిద్రలేమి సమస్యను ఎదుర్కొనే వారికి ఇది దివ్యౌషధంగా చెప్పుకోవచ్చు. అంతేకాదు డిప్రెషన్ సమస్యలను దూరం చేస్తుంది.

**3.**బెడ్‌రూంలో నిద్రను పాడు చేస్తున్న ఈగలు,దోమలు,ఇతర కీటకాలను నివారించే శక్తిసామర్థ్యం నిమ్మరసంలో ఎక్కువగా ఉంది. అందుకే నిమ్మ ముక్కలను బెడ్‌రూంలో పెట్టుకోవడంవలన దోమలు పోతాయి.

## మహాభారతంలోని అశ్వత్థామ...ఇప్పటికీ ఆ ప్రాంతంలో తిరుగుతూ ఉంటాడట . . .!



మహాభారతానికి చెందిన అనేక కథలు మనకు ప్రచారంలో ఉన్నాయి. అందులో ద్రోణాచార్యుడి కుమారుడు అశ్వత్థామకు చెందిన కథ కూడా ఉంది. అయితే నిజానికి అశ్వత్థామ మరణం అంటూ లేని చిరంజీవి అట. అలా అని అతనికి వరం ఉంది. ఈ క్రమంలో కురుక్షేత్ర యుద్ధంలో అశ్వత్థాముడు కౌరవుల పక్షాన నిలిచి పాండవులతో యుద్ధం చేస్తాడు కూడా,అయితే ఆ యుద్ధంలో పాండవులు గెలిచాక అశ్వత్థామ పారిపోయి,ఓ ప్రదేశంలో ఉంటాడట.అదే ప్రదేశం ఇప్పుడు ఎక్కడ ఉందో తెలుసా? **గుజరాత్-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉంది. దాని పేరు చెవదన. అక్కడ అశ్వత్థామ ఇప్పటికీ దెయ్యం రూపంలో తిరుగుతూ ఉంటాడట.** ఈ కార్యక్రమంలో కొందరు అతన్ని చూసినట్టు కూడా చరిత్ర చెబుతోంది. అయితే అశ్వద్ధామ అక్కడ అలా ఎందుకు ఉన్నాడో అతనికి ఉన్న శాపం ఏమిటో ఇపుడు తెలుసుకుందాం- కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు,అశ్వత్థామ ఇద్దరూ తలపడతారు. ఈ క్రమంలో ఇరువురు ఒకరిపై ఒకరు బ్రహ్మాస్త్రాలు ప్రయోగించుకుంటారు.అయితే అవి రెండూ కలిస్తే ప్రళయం వస్తుందని ఋషులు హెచ్చరించడంతో అర్జునుడు తాను వేసిన బ్రహ్మాస్త్రాన్ని విజయవంతంగా ఉపసంహరించుకుంటాడు. కానీ అశ్వత్థామ ఆ పని చేయలేకపోతాడు. దీంతో ఆ బ్రహ్మాస్త్రానికి కచ్చితంగా లక్ష్యాన్ని చూపించాల్సి వస్తుంది. అప్పుడు అశ్వత్థామ ఏం చేస్తాడంటే దాన్ని పాండవ స్త్రీల గర్భాల మీదకు వదులుతాడు. వారిలో అర్జునుడి కోడలు ఉత్తర కూడా ఉంటుంది. ఆమె అభిమన్యుడి భార్య. ఆ సమయంలో ఉత్తర గర్భంలో ఉంటుంది. ఆమె కడుపులో పరీక్షిత్తు ఉంటాడు. అయితే బ్రహ్మాస్త్రం కారణంగా పరీక్షిత్తు మృతి చెందుతాడు. కానీ,కృష్ణుడు తన యోగమాయతో చనిపోయిన శిశువును మళ్లీబ్రతికిస్తాడు. ఈ క్రమంలో కృష్ణుడు అశ్వత్థామకి శాపం పెడతాడు. కలియుగం అంతం అయ్యేవరకు 6వేల సంవత్సరాలు దెయ్యంగా జీవించాలని శాపం పెడతాడు. అదే విధంగా అక్కడే ఉన్నట్లు చెబుతారు.

# షుగర్ వ్యాధి గ్రస్తులకు 9పవర్‌ఫుల్ టిప్స్

ఆరోగ్య యజ్ఞం

డయాబిటీస్ బారిన ఏటా దేశంలో 64కోట్ల మంది పడుతున్నా జబ్బు ఇది. టైప్-1,టైప్-2,ఏదైనా రెండింటి వల్ల రక్తంలో ఉన్న షుగర్ స్థాయిలు పెరుగుతాయి. అయితే ఈ రెండింటి ట్రీట్‌మెంట్లు కొద్దిగా వేరేగా ఉంటాయి. టైప్-1కు ఇంజక్షన్లు ఇవ్వటైప్-2కు టాబ్లెట్లు ఇస్తారు. ఈ క్రమంలో ఏ తరహా షుగర్ వ్యాధి వచ్చినా దానికి వైద్యులు ఇచ్చే మందులతోపాటు క్రింద ఇచ్చిన పలు సూచనలు పాటిస్తే దాంతో షుగర్ గణనీయంగా అదుపులోకి వస్తుంది.ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**1.**దాల్చిన చెక్కకు రక్తంలోని చక్కెరను అదుపు చేసే గుణం ఉంది. ఇందులో ఇన్సులిన్ తరహా ఔషద గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. అయితే దాల్చిన చెక్కను ఎలా వాడాలంటే. . .దీనికి చెందిన పొడిని 3 టేబుల్ స్పూన్ల మోతాదులో తీసుకుని ఒక లీటర్ నీటిలో వేసి మరగించాలి. 20నిముషాల పాటు ఆ నీరు బాగా మరిగాక వచ్చే ద్రవాన్ని వడకట్టి రోజూ ఉదయం,సాయంత్రం భోజనానికి అరగంట ముందు తాగాలి. దీంతో కేవలం కొద్ది రోజుల్లోనే షుగర్ వ్యాధి అదుపులోకి వస్తుంది.

**2.**టైప్-1 డయాబిటీస్‌ను సమర్ధవంతంగా నయం చేసి గుణాలు తేనెలో ఉన్నాయి. ఇందుకు గాను 2010లో జరిగిన పలు అధ్యయనాలు కడా సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. టైప్-1 డయాబెటీస్ ఉన్నవారు తేనెను నిత్యం ఏదో ఒక విధంగా తీసుకుంటే దాంతో వారి షుగర్ స్థాయిలు అదుపులోకి వస్తాయి.

**3.**వెల్లుల్లిలో అలియం సాటివం అనే ఓ రకమైన రసాయనం సమృద్ధిగా ఉంటుంది. ఇది టైప్-2 డయాబిటీస్ వ్యాధిగ్రస్తులకు మంచిది. ఇది వారి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను అదుపు చేస్తుంది. నిత్యం ఉదయాన్నే పరగడపున కొన్ని వెల్లుల్లి రేకుల్ని అలాగే పచ్చిగా తింటుంటే దాంతో షుగర్ వ్యాధి నియంత్రించుకోవచ్చు.

**4.**రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు కరివేపాకులోనూ ఉన్నాయి. వీటిలోని ఔధ కారకాలు డయాబెటీస్‌ను అదుపు చేస్తాయి. నిత్యం ఉదయం,సాయంత్రం భోజనానికి అరగంట ముందుగా గుప్పెడు కరివేపాకు ఆకులను తింటే చక్కెర వ్యాధి నయం అవుతుంది.

## మజ్జిగలో ఈ రెండూ కలిపి తీసుకుంటే ఉన్న షుగర్‌వ్యాధి అదుపులోకి వస్తుంది.

ఇపుడు ప్రతి ఇంట్లో కనీసం ఒక్కరైనా షుగర్‌వ్యాధి బారిన పడుతున్నారు. డయాబిటీస్‌ని నిర్లక్ష్యం చేస్తే అంతర్గత అవయవాలు ముఖ్యంగా కడ్నీలు దెబ్బతానే అవకాశం ఉంది. కాబట్టి డాక్టర్ సూచించి మందులు వాడుకుంట ఈ మేతి లెమన్ బట్టర్ మిల్క్ రెగ్యులర్‌గా తీసుకొంటే షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి.

ఒక గ్లాస్ మజ్జిగలో ఒక స్పూన్ మెంతుల పౌడర్,అరచెక్క నిమ్మరసం,చిటికెడు ఉప్పు కలిసితే లెమన్ బట్టర్‌మిల్క్ తయారు అవుతుంది.

ఈ మెంతి లెమన్ బట్టర్ మిల్క్ ఉదయం పరగడుపున తీసుకోవాలి. అలాగే పడుకునేటప్పుడు ఒక సారి తీసుకుంటే కొద్ది రోజుల్లో మంచి ఫలితాన్ని పొందుతారు.

డయాబిటీస్ మందులు విషయంలో కాస్త జాగ్రత్తవహించాలి. మార్కెట్‌లో దొరికే ఏదిపడితే అది వాడకుండా అర్హత కలిగిన వైద్యులు డైటీషియన్స్ సలహా మేరకు మాత్రమే వాడుకోవాలి.

చదవండి! సాయిసన్నిధి

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా:-**

సాయిసన్నిధి, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523316.
ప్రకాశజిల్లా,ఆంధ్రప్రదేశ్. సెల్: 9966250595.

**చందాదారులకు విజ్ఞప్తి:**

పోస్టల్‌వారు చందా నెంబరు,
చందా ముగింపు వివరాలు అడ్రసుపై
ప్రింట్‌చేయ కూడదని
తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర
వివరాలు తెలుపలేకపోతున్నాం.
-సంపాదకులు.

# విద్యా,ఉద్యోగ సమాచారం

## ప్రవేశ పరీక్ష షెడ్యూలు-2017

| ఆంధ్రప్రదేశ్ | నిర్వహించుతేదీ | తెలంగాణ | నిర్వహించు తేది |
|---|---|---|---|
| ఎడ్ సెట్ | ఏప్రెల్ 20 | టిజెన్ సెట్ | జూన్ 11 |
| లా సెట్ | ఏఫ్రెల్ 20 | ఎం. సెట్ | మే 12 |
| ఎం. సెట్(ఇంజనీరింగ్) | ఏఫ్రెల్ 25-28 | ఇ. సెట్ | మే 6 |
| ఐసెట్ | మే 2 | ఐ. సెట్ | మే 18 |
| ఈ సెట్ | మే 3 | ఎడ్ సెట్ | మే 28 |
| పి.జీఈసెట్ | మే 9,10 | పిజిఇసెట్ | మే 30 |
| | | పిఇసెట్ | మే 16 |
| | | లాసెట్,పి.జిఎల్ సెట్ | మే 27 |

### టీఎస్-స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్-2017

తెలంగాణాలోని డిగ్రీ కళాశాలు,యూనివర్శిటీల్లో లెక్చరర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి టిఎస్-సెట్-2017 ద్వారా ఉస్మానియా యూనివర్శిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత: 55శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పీఈ చివరి సంవత్సరం చదువుతున్నవారు లేదాఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పీ. హెచ్.డీ అర్హత ఉండి 19-9-1991 తేదీ నటికి పీ.జీ డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరకాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా,రిజిస్ట్రేషన్ ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ. 1000/-బి.సీ.అభ్యర్థులకు రూ. 800/-,ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగులకు రూ. 500/- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-3-2017 హాల్ టికెట్ డౌన్‌లోడ్: 20-5-2017,పరీక్ష లేది:11-6-2017.

### ఎస్.బీ.ఐలో -2316 ప్రొబేషనరీ ఆఫీసర్స్

మొత్తం పోస్టులు-2313, అర్హత: ఏదైనా డిగ్రీ,వయసు: 2017 ఏఫ్రిల్-1నాటికి కనీసం 21సం॥లు,గరిష్టంగా -30ఏళ్ళు మించరాదు.ఫీజు: రూ. 600లు,ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగులవారికి రూ. 150లు, పి.ఓ పరీక్షకు కేవం నాలుగు సార్లే అర్హత కలదు. దరకాస్తుకుఆఖరు తేదీ: మార్చి-6వ తేది.హాల్‌టికెట్-ఏప్రెల్ 15 నుండి ఆన్‌లైన్ ప్రిలిమినరీ- ఏప్రిల్29,30,మే-6,7.

**సదరన్ ఏఏఐలో జూనియర్ అసిస్టెంట్స్-147** పోస్టులు.అర్హత: పదవతరగతి తోపాటు మూడేండ్ల డిప్లొమా ఇన్ ఇంనీరింగ్,(మెకానికల్,ఆటోమొబైల్/ఫైర్)లో 50శాతం మార్కులు,రెగ్యులర్‌గా ఇంటర్మీడియట్‌లో 50శాతం మార్కులు కలిగి,వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు ద్వారా లైట్ మోటార్ వెహికల్ లైసెన్సు కలిగి ఉండాలి. వయసు: 2017 మార్చి 31 నాటికి 30ఏండ్లకు మించరాదు.ఫిజికల్ ఫిట్‌నెస్-ఎత్తు-167సెం.మీ,ఛాతీ-81 సెంమీ,గాలి పీల్చునపుడు 5సెంమీ,వ్యాకోచం చెందాలి. కనీసం-50కేజీలు తగ్గకుండా ఉండాలి.అప్లికేషన్ ఫీజు-రూ. 100/-అపిలకేషన్ చివరి తేదీ:మార్చి31.

### రాబోవు నోటిఫికేషన్స్:

**ఆర్.ఆర్.బి.అసిస్టెంట్ లోకోపైలట్-23,801 పోస్టులు**
**ఆర్.ఆర్.బి గ్రూపు-డి,36000పోస్టులు**
**ఎస్.బి.ఐ క్లరికల్ కేడర్-15000పోస్టులు.**
**తెలంగాణ అటవీశాఖలో 2000పోస్టులు.**
**టి.యస్‌పి.యస్.సి జూ.అసిస్టెంట్-244పోస్టులు**
**యస్‌యస్‌యస్‌సి సి.జియల్ నోటిఫికేషన్ మార్చి 11, చివరితేది ఏప్రెల్ 15**
**ఏ.పి.ఫారెస్టు డిపార్టుమెంట్ -2000పోస్టులు.**
**ఆర్‌ఆర్‌బి టెక్నికల్,స్టాఫ్‌నర్సు**
**ఎల్ఐసి అసిస్టెంట్,ఏఏ.ఓ**
**ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా-5000పోస్టులు.**
**ఆర్.ఆర్.బి అసిస్టెంట్స్,ఆర్.ఆర్.ఆర్‌బి జూనియర్ అసిస్టెంట్స్-15000పోస్టులు.**

---

**మహిళలకు విజ్ఞప్తి:** మహిళా బ్రాహ్మణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యాసరూపంగా పంపిన ప్రచురిస్తాం.ప్రఖ్యాంతిగాంచిన బ్రాహ్మణ మహిళల గురించి ఫోటోతో పంపిన ఉచితంగా ప్రచురిస్తాం.వ్రాసిన వారి పేరు,ఫోలోను ,వారి పేరుతోనే వ్యాసం ప్రచురిస్తాము. వినియోగించుకోగలరు.-సంపాదకులు

చిన్నారుల పేజి

# శ్రీకృష్ణలీలలు

శకటాసుర భంజనం

-శ్రీగర్గభాగవతంలోని కథ



*"ఏమినోము పలమో,ఇంతప్రొద్దుక్క వార్తవింట మబలలారా వీనులలర*
*మన యశోధ చిన్ని మగవాని గకెనట చూచివత్తమమ్మ సుదతలారా!"*

అంటూ ఒకరినొకరు పిలుచుకుంటూ వ్రజభామలందరూ చిన్ని కృష్ణుని చూడవచ్చారు. బాల కృష్ణుని కురులు ముడిచి పరిమళ పుష్పములతో అలంకరించారు. ఆ చిన్ని శిశువు నుదుట కస్తూరి దిద్ది కాటుక పెట్టారు. చెవిపోగులు,పులిగోరు, చంద్ర హారము బాలునికి ధరింపచేశారు. బోసి నవ్వులొలికిస్తున్న జగన్నాధుని బుగ్గన గడ్డముపై చుక్కలు పెట్టారు.చేతులకు కడియాలు,ముంజేతులకు మురుగులు,మొలకు బంగారు త్రాడు కట్టారు. బాలుని రూపంలో ఉన్న శేషసాయికి నీరాజనాలిచ్చి ఉయ్యాల బాలునూచెదరు. అంటూ బాలుని బండిక్రింద నున్న పసిడి తొట్టిలో పడుకోబెట్టి లాలిపాటలు పాడారు. వ్రజభామలు ఎన్నో కానుకలు,పిండివంటలు మొదలగునవి ఇచ్చారు.

ఈ కోలాహలంలో కంసప్రేరితుడైప శకటాసురుడు వాయు రూపంలో వచ్చి పరమాత్మపై బండిని పడత్రోశాడు. ముద్దులొలికిస్తున్న చిన్ని కృష్ణుడు ఆ శకటమును తన్నాడు. రివ్వున బండి ఎగిరి శకటునిపై పడి,ఆతని తల వ్రక్కలయ్యెను. బండిపై ఉన్న క్షీరదదిబాండములు క్రిందపడి పగిలెను.


అలికిడి వినిన వ్రజభామలు కలవరంతో చూడగా,బాలకృష్ణుడు కేరింతలు కొట్టుతూ, ఆడుకుంటున్నాడు. ఈ లీలను చూసిన గోపబాలుడు జరిగిన సంగతి వ్రజ భామలకు చెప్పిరి. ఆశ్చర్యపడి నందనందునకు యర్రని నీటితో దిష్ఠితీసి భూసురులచేత వేదాశీర్వచనములు లోక రక్షకునకు రక్ష కట్టిరి. శంకటాసురుని వృత్తాంతము-హిరణ్యలోచనుని పుత్రుడైన ఉత్కచుడు చాలా క్రూరుడు .ఒకసారి అతడు తన స్వాభావికమైన క్రూరత్వముచే లోమశ మహర్షి ఆశ్రమములో ఉన్న వృక్షలతాదులను పెరికివేశాడు. ఆతని క్రూర బుద్ధిని చూసి, ఆమహర్షి ఓ పాముదేహము విడిచినట్లు ఈదేహము విడువుమని అని శపించినాడు.పశ్చాత్తాపముతో మహర్షి పాదాలపై పడి క్షమించమని వేదుకున్నాడు ఉత్కతుడు. పశ్చాత్తాపానికి మించిన ప్రాయిశ్చిత్తం లేదు. ఐననూ నీవు చేసిన కర్మకు శిక్ష తప్పదు. ద్వాపరమున శ్రీకృష్ణ పరమాత్మ నిన్ను విధించును. ఆ పురుషొత్తముని పాదస్పర్శతో నీకు శాపవిముక్తి కలుగుతుంది.అని శాపావకాశం చెప్పాడు లోనశ మహర్షి. ఆ ఉత్కతుడే శకటాసరుడు.

## పిల్లలూ ఈ కథలోని నీతిని మరొకసారి చూద్దాం!

క్రూరత్వం కడు దుష్ట స్వభావవము.అసుర లక్షము. తోటి మానవులు జంతువులతోనే గాక,వృక్షములతో కడా మైత్రీ భావముతో ఉండవలెనని మనకు ఈ కథ ద్వారా తెలిసినది. మన శాస్త్రాల ప్రకారం ఒక చెట్టును ఊర్కె నరకడం మహాపాపం. అవసరార్ధం ఒక వృక్షమును నరికితే దానికి బదులు నాలుగు వృక్షములు నాటమని ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి.ఉత్కతుడు ఊరికే ఎన్నో వృక్షములు నరికివేసి,ఆ తప్పుకు శిక్ష ననుభవించాడు.

# పదయజ్ఞం-3 (మార్చి-17)

నిర్వహణ:
శ్రీమేరికపూడి సీతాపతిరావు



## ఆధారాలు-అడ్డం

**1.**ఒకప్పుడు వరి అన్నమును ఇట్లా అనే వారు
**4.**పెళ్ళిళ్ళలో కొందరు పంచె నాలుగు చెరుగులు పట్టి మధ్య కర్రతో ఎత్తిపట్టేది.
**6.**దీన్ని బంగారాన్ని అతకటానికి ఉపయోగిస్తారు
**7.**హంస
**8.**విత్తు
**11.**ఒకరకమైన మల్లె
**12.**తెలుగు కావ్యములు
**14.**నెయ్యి
**15.**ఈర్ష్య,అసూయ
**16.**సంస్కృతంలో నాన్నను ఇట్లా గూడా పిలుస్తారు
**20.**చిన్న పిల్లవాడు.
**21.**యజ్ఞాల్లో అగ్నిని మథించేది.

## ఆధారాలు-నిలువు

**1.**తపన
**2.**పాతధాన్యపు కొలత. పైకి
**3.** ఇవి లేనిదే ఇవి పూర్తి చేయటం సాధ్యంకాదు
**4.**ఒకప్పుడు చిన్నపిల్లలకు పోసేవారు.ఇప్పుడు లేనట్టే
**5.**తాలు, తపక దానితో వేరు చేస్తారు.పైకి చూడాలి
**9.**వివాహిత
**10.**అసత్యము
**13.**ఇది చెరిగిపాదా?
**14.**వసంత రుతువు
**17.**యువతి
**18.**బాగా పండు
**19.**ఎద్దులకు కాడిని దీనిమీద పెడతారు.పైకి.

## నిబంధనలు:-

**1.**ఈ పదయజ్ఞం -3, కూపన్‌ను ఏఫ్రిల్ 10వ తేదీ లోగా మా కార్యాలయానికి పంపాలి.

**2.**పదయజ్ఞం కూపన్లలో కరెక్టు సమాధానాలు ఇచ్చిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేయబడును.

**3.**మే 2017 సంచికలో విజేతల జాబితా ను ప్రచురించబడుతుంది.

**4.**మే నెలాఖరులోగా విజేతలకు సంబం ధిత బహుమతి పంపబడుతుంది.

## బహుమతులు:-


**మొదటి బహుమతి-.రూ.200/-విలువ జేసే ఆధ్యాత్మిక పుస్తకము పంపబడును.**
**ద్వితీయ బహుమతి: రూ.100/-ల విలువజేసే ఆధ్యాత్మిక పుస్తకాలు పంపబడతాయి.**
**మూడవ బహుమతి: రూ.50/- విలువగల పుస్తకాలు పంపబడతాయి.**

కూపన్లు తక్కువగా వస్తే ఒక బహుమతికే కుదించ బడుతుంది.కూపన్లు ఎక్కువ సంఖ్యలో వస్తే లాటరీ విధానంతో ముగ్గురు విజేతలను ఎంపికచేయబడుతుంది. బహుమతులు నిర్దేశించిన నెలలోగా అందని పక్షంలో మా కార్యాలయానికి విజేత ఫోన్ లేదా ఉత్తరం వ్రాయవచ్చును.

ఈ కూపన్ కట్ చేసి రూ. 5/-పోస్టల కవర్‌లో పెట్టి కవర్‌పై చిరునామా ఈ క్రింది విధంగా వ్రాయాలి-


**పదయజ్ఞం-3 కూపన్**
పేరు ..........................................
చిరునామా:..................................
................................................
...........................సెల్:.................

**పదయజ్ఞం-3, కేరాఫ్ యజ్ఞోపవీతం కార్యాలయం, 5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా,ఏ.పి.**



# మార్చి నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | **ర**వి,బుధ గ్రహాల శుభస్థితివల్ల ఇంట్లో శుభకార్యక్రమాలు జరుగుతాయి. సంతోషకరమైన వార్త వింటారు.ఆరోగ్యం సహకరిస్తుంది.ఆత్మీయులు ప్రేమాభిమానాలు కురిపిస్తారు. ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉంటారు. సానుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ధనలాభం సూచితం. కుజ,శుక్ర గ్రహాల దోషముంది. వివాదాలవల్ల ప్రశాంతత లోపిస్తుంది. వృధాసంచారం. పనుల్లో ఆటంకాలు కలుగుతాయి.మానసిక ఆందోణన పెరుగుతుంది. అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. కుజ,శుక్ర గ్రహాల స్తోత్ర పఠనంవల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్ళగలుగుతారు |
| **వృషభం:**  | **ర**వి,కుజ,శుక్రుల శుభస్థితివల్ల వృత్తి,ఉద్యోగ వ్యాపారాల్లో జయకేతనం ఎగురవేస్తారు. శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. ఆర్థికంగా విజయాలు సాధిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ప్రభుత్వ పరమైన సన్మానాలు,సుసౌఖ్యం,ధైర్యం,శరీరబలం ,కీర్తి,భోజన సౌఖ్యం అభిస్తాయి. బుధ,గ్రహ దోషం ఉంది. కుటుంబ విషయాల్లో ఓర్పు అవసరం. బుధ గ్రహ ధ్యాన శ్లోక పఠనం సత్‌ఫలితాలకు మార్గం సుగమమం చేయగలడు. |
| **మిథునం:**  | **ర**వి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. ఎవర్నీ అతిగా నమ్మకండి. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. ఉద్యోగంలో స్థానచలనం సూచకం. గిట్టనివారు మీ ఉత్సాహంపై నీరు చల్లుతారు. ఆర్థికపరమైన విషయాల్లో శ్రద్ధ అవసరం. దైవధ్యానంతో ఆపదనుండి బయటపడతారు. |
| **కర్కాటకం:**  | **శు**క్ర గ్రహ శుభ స్థితి వల్ల పనుల్లో విజయం సాధిస్తారు. పెద్దలపట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉంటారు. వస్త్ర లాభం పొందుతారు. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. మిమ్మల్ని విరోధించేవారితో జాగ్రత్త. వృధాప్రయాణాలతో కాలహరణమవుతుంది. స్థాన చలనం జరుగవచ్చు. అకాలభోజనం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం కలుగుతుంది. |
| **సింహం :**  | **శు**క్ర గ్రహ శుభస్థితివల్ల దు:ఖనాశనం. మహాసౌఖ్యం పొందుతారు. బంధుమిత్రులను కలుస్తారు. రవి,కుజ,బుధ,గ్రహాల దోషం ఉంది. బంధుమిత్రులతో గొడవలు తెచ్చుకోకండి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం జాగ్రత్త. కొన్ని సంఘటనల వల్ల ఉత్సాహం తగ్గుతుంది. పనిలో అడ్డంకులు వస్తాయి. విదేశీ ప్రయాణాలు చేస్తారు. పై అధికారులతో జాగ్రత్తగా ఉండాలి. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనసు స్వాధీనంలోకి రావడమే కాక,సత్ఫలితాలకు దారి చూపుతుంది. |
| **కన్య :**  | **ర**వి,బుధ గ్రహాల శుభస్థితి వల్ల లక్ష్యాలకు చేరువవుతారు.వస్త్ర ధాన్యాది లాభాలు ఉంటాయి. ఒక వార్త మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. విద్య,వినోద సుఖాన్ని పొందుతారు. కుజ,శుక్రగ్రహాల దోషం ఉంది. ఖర్చులు పెరగడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తవచ్చు. అనవసర విషయాల్లో తలదూర్చరాదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి. కుజ,శుక్ర,గ్రహాల ధ్యాన శ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనసు స్వాధీనంలోకి రావడమే కాక సత్ఫలితాలకూ దారి చూపుతుంది. |
| **తుల :**  | **కు**జ గ్రహ శుభస్థితి వల్ల స్థిర సంకల్పముతో వ్యవహరించి విజయాన్ని అందుకుంటారు. ధర్మసిద్ధి కలదు. రవి,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. వృత్తి,ఉద్యోగ,వ్యాపారాల్లో ఓపిక అవసరమవుతుంది.మొహమాటం వల్ల లేనిపోని సమస్యలు కొని తెచ్చుకోకండి. విరోధాలకు చోటివ్వరాదు. అపకీర్తిపాలు చేసేవారు పక్కనే ఉంటారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని మరవకండి. రవి,బుధ,శుక్ర గ్రహాల ధ్యాన శ్లోకాలను పఠనం సత్ఫలితాలకు మార్గం చేయగలదు. |
| **వృశ్చికం:**  | **బు**ధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల జీవితాశయం దిశగా ముందడుగు వేస్తారు.అనుకున్న పనులను చక్కని ప్రణాళికతో పూర్తి చేస్తారు.ధనధాన్య సమృద్ధి ఉంది. మాతృసౌఖ్యం ఉంటుంది. రవి,కుజ గ్రహాల దోషం ఉంది. ఎదుటివారి మనోభావాలను గౌరవించడం ద్వారా వివాదాలు దరిచేరవు. ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. రవి,కుజ గ్రహాల స్తోత్రాలు చదివి శుభఫలితాలు పొందగలరు. |

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు :**



రవి,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల గంభీరంగా ఉంటారు. బుద్ధిబలంతో అనుకున్నది సాధిస్తారు.ధనలాభం ఉంటుంది. విందు,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుస్తారు. సంతోషకరమైన జీవితాన్ని గడుపుతాను. కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. సాహసానికి పరీక్షా కాలం. పై అధికారులతో అతి చనువు పనికి రాదు. అందరికీ ఆమోదయోగ్యమైన పనులు చేయడం ద్వారా విజయాలకు త్వరగా చేరువ కావచ్చు. కుజ,బుధ గ్రహాల స్తోత్ర పఠనం వల్ల బుద్ధిపరమైన యింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్లగలుగుతారు.

**మకరం :**



కుజ,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల వృత్తి ఉద్యోగ,వ్యాపార లక్ష్యాల కోసం ఉత్సాహంగా పనిచేస్తారు. ఆర్థికపరంగా వృద్ధి చెందుతారు. ఆరోగ్యం బాగుంటుంది. గొప్పవారితో సాంగత్యం ఏర్పడుతుంది.శత్రువులు మిత్రులుగా మారతారు. రవి గ్రహ దోషం ఉంది. వ్యవసాయం,వ్యాపారాల్లో అనుభవజ్ఞుల సలహాలు అవసరమవుతాయి. చెడు సాహసాల వల్ల గౌరవం తగ్గుతుంది. రవి గ్రహ ధ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది.

**కుంభం :**



శుక్ర గ్రహ శుభస్థితి వల్ల కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. కార్యనిర్వహణలో మీరు చూపే శ్రద్ధ మీద విజయం ఆధారపడి ఉంటుంది. చెడు స్నేహాలు చేయకండి. కలహాలకు దూరంగా ఉండాలి. ఆర్థిక ఖర్చులు పెరగకుండా జాగ్రత్త పడాలి. రవి,కుజ,బుధ గ్రహాల స్తోత్ర పఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్ళగలుగుతారు.

**మీనం :**



శుక్ర గ్రహ శుభస్థితి వల్ల ఏకాగ్రతతో పనిచేసి విజయం సాధిస్తారు.ఆర్థికంగా పురోగతి ఉంటుంది. శుభవార్తలు వింటారు.రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. శారీరక శ్రమ అధికమవుతుంది. ఆప్తులతో మాట పట్టింపులకు పోకండి. ఆపద,అవమానాలను మనోధైర్యంతో తట్టుకోవాలి. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాల పఠనం సత్ఫలితాలకు మార్గం సుగమం చేయగలదు.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.............................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం...........................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి.............................

ఫోన్/సెల్ నెం................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..........................

.................................................................................

.................................................................................

గమనిక:

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.


కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను



**1.**దిట్టకవి శ్రీరామచంద్ర విజయసారధి శ్రీవైష్ణవ, కౌశికస,ఆరుద్ర-2పాదం, 28-1-1972,, అర్ధ రాత్రి 1.37నిముషాలు,5.5", బి.యస్.సి., పి.సి డి.పి. యం (యం.బి.ఏ-హెచ్.ఆర్), యం.ఏ., (ఫిలాసఫి), విజయవాడలో ఇంటిపరకరముల హొల్‌సేల్ షాపులో పార్టనర్ షిప్,నెలకు రూ.20వేలు ఆదాయం, రూ.20లక్షల యఫ్.డిలు కలవు,4ఎకరముల మాగాణి కలదు,(సుమారు 6కోట్ల విలువ జేయును),యఫ్.డిలమీద వడ్డీగా రూ.60వేల వడ్డీ వచ్చును. **కా.వి:** శ్రీవైష్ణ లేదా వైఖానస శాఖలకు చెందినదై ప్రధమ వివాహ వధువై ఉండవలెను.చదువు,కట్నకానుకల గురించి పెద్దగా పట్టింపులేదు. **కాంటాక్టు:** డి.పి.యస్.ఆచార్యులు, మంటడ గ్రామం,కృష్ణాజిల్లా,-521256,ఫోన్:08676-235392, సెల్:8790 468016,**మరో కాంటాక్టు :** కె.ఏ.యల్.కుమారి ,పెనుగొండ,పశ్చిమగోదావరిజిల్లా,ఫోన్:08819-246431,సెల్: 995 9128561.(5-3)

**2.**భారద్వాజస,వైదీకి,తెలగాణ్యులు,వంగర సాయిక్రిష్ణ సాయి,యం.బి.ఏ.మెడికల్ రిప్రజెంటేటివ్,జీతం: 35వేలు, 14-7-1988,ఉదయం.8.05,ఇంకొల్లు,పునర్వసు-4,5.5",తెలుపు,**కా.వి:** గ్రాడ్యుయేట్,**కాంటాక్టు:** వి.గోపాలక్రిష్ణ మూర్తి,ఒంగోలు,సెల్:9542315596.

**3.**కౌండిణ్యస,వైదికి,వెలనాడు,ధూళిపాళ కాశీవిశ్వనాథ్,పాలిటెక్నిక్,కంప్యూ,బి.టెక్,బిజినెస్,వార్షికంగా 15లక్షలు,8-7-1979,ఉ॥ 11.25,నరసరావుపేట,మూల-4,5.9,**కా.వి:** సాంప్రదాయం.గ్రాడ్యుయేట్,డైవర్స్ ఇచ్చినా ఫర్వాలేదు. **కాంటాక్టు:** డి.సత్యనారాయణమూర్తి,రిటైర్డ్ మెకానిక్,ఇంనెం.11-7-6/42,నవోదయ నగర్ నరసరావుపేట, గుంటూరుజిల్లా,-522601.

**4.**వాధులస,వైదీకి,తెలగాణ్యం,చక్రాల సాయిశశిధర్,యం.యస్.సి,యంఫిల్,బయోటెక్నాలజి,వార్షికంగా రూ.4లక్షలు, 4-8-1986,మధ్యాహ్నం.2.53,కందుకూరు,పునర్వసు-4,5.8",**కా.వి:** అందంగా,బెంగుళూరు/హైదరాబాద్‌లో ఉద్యోగం,**కాంటాక్టు:** శివరామకృష్ణప్రసాద్,టీచర్,నెల్లూరు,సెల్:9550909734.

**గమనిక:** ఈ పేజీలో ప్రచురించడానికి వధూ/వరులు రూ.100/-,ఫోటోతో రూ.200/- పంపిన ప్రచురించగలం.3నెలలు రిగ్యులర్‌గా ప్రచురించుటకురూ.250/-,ఫోటోతో-రూ.500/-చెల్లించవచ్చు . -సంపాదకులు

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### పాఠకులపేజీ

**ఈ పేజీ పూర్తిగా పాఠకులకే కేటాయించబడింది. యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురింపబడిన వ్యాసాలపై,శీర్షికలపై,లేఖలు వ్రాయవచ్చు.**
పాఠకులపేజి,కేరాఫ్ యజ్ఞోపవీతం,
5/51,శివాలయం
వాధి,మార్కాపుర-523316

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**




## ఆంధ్రకేసరి బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం

7-7-18,లాయర్‌పేట,ఒంగోలు,ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-237827.




# వధువులు:

**1.**శ్రీవత్సస,ఆరువేలనియోగులు,పత్తిపాటి వెంకట లక్ష్మీసుధా మాధవి,16-8-1993,రాత్రి9.17,,ప్రొద్దుటూరు,పుష్యమి-4, 5.7", రెడ్, బి.టెక్, **కా.వి:** మంచి ఉద్యోగం, మంచిజీతం, **కాంటాక్టు:** పి.జానకీరామమూర్తి,డిప్యూటి ఇంజనీర్, ముత్యాల పాడు. ప్రకాశంజిల్లా,సెల్:7287071065.

**2.**కౌండిన్యస,ఆరువేలనియోగులు,జిడుగు కళ్యాణి,యం.సి.ఏ, 21-3-1991,ఉదయం.7.25,యర్రగొండపాలెం,కృత్తిక-3 పాదం,5.4",**కా.వి:** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,మంచి ఉద్యోగం, గుంటూరు/ ప్రకాశంజిల్లాకు చెంది యుండాలి, **కాంటాక్టు:** జిడుగు నరసింహకృష్ణ,ఇం.నెం.8-110/30,పి.మోహన్‌రావు కాంప్లెక్సు,పిడుగురాళ్ళ,గుంటరుజిల్లా,సెల్:9491122870. 9491670122.8977767409.

**3.**శ్రీవత్సస,ఆరువేల నియోగులు,నాగులూరి పద్మప్రియ,బి.టెక్ (మెకానికల్),6-4-1989,రాత్రి.7.08,ఒంగోలు,రేవతి-4 5.2",వైట్,**కా.వి:** అందంగా,సాఫ్ట్‌వేర్/ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** యన్.వి.యస్.భరత్‌కుమార్,7-10-13ఏ,చైతన్య స్రవంతి పబ్లిక్ స్కూలు దగ్గర,లాయర్‌పేట,ఒంగోలు,సెల్:81 25280613.

**4.**కాశ్యపస,ఆరువేల నియోగులు,వెల్లంపల్లి శిరీష,యం.టెక్, పి.హెచ్.డి.,6-7-1986,.ఉదయం 8.15,ఒంగోలు,ఆరుద్ర 1వపాదం,5.3",ఎరుపు,**కా.వి:** ప్రభుత్వ డాక్టర్/బ్యాంకు పి.ఓ, యం.యస్./యం.బి.ఏ./పి.హెచ్.డి,**కాంటాక్టు:** వి.సరస్వతి, ఇం.నెం.14-1-32,భీమరాజువారి స్ట్రీట్,కోర్టు సెంటర్, ఒంగోలు,సెల్: 949218308.

**5.**భరద్వాజస, అన్నవరం సాయి మౌనిక, బి.టెక్, కంప్యూ, 24-5-1985,ఉదయం.1.46,కావలి,ఉత్తరాభాద్ర-3, 5.1",తెలుపు,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి,/బ్యాంకు/సాఫ్ట్‌వేర్ ఉద్యోగి/,డాక్టర్,**కాంటాక్టు:** అన్నవరపు హనుమ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్,సర్వే అండ్ ల్యాడ్స్ శాఖ,కడప,సెల్:9866 169507.

**6.**కాశ్యపస,నియోగులు,తాడిపత్రి వెంకటనాగ సాయి శార్వాణి, బి.టెక్,డిజైన్ ఇంజనీర్.టి.సి.యస్,వార్షికంగా రూ..6లక్షల జీతం,17-11-1993,ఉదయం.10.54,చీరాల,పూర్వాషాఢ 1,5.7",**కా.వి:** అందం,సాఫ్ట్‌వేర్,ర.50వేలకు తక్కువ జీతం ఉండాలి. **కాంటాక్టు:** టి.వి.సుధాకర్,రిటైర్డ్ హెడ్‌మాస్టర్, నెల్లూరు,సెల్:9490831140.

**7.**ఆత్రేయస,వైదీకి,తెలగాణ్యులు,యడవల్లి వెంకట లక్ష్మీసుబ్రహ్మణ్య భారతి,బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,యం.యన్.సి.అటాస్,బెంగుళూరు, రూ.36వేలు జీతం,20/21-7-1982,తెల్ల.2.51,ఒంగోలు,ఉత్తరాషాఢ,5.4",**కా.వి.**బి.టెక్/యం.బి.ఏ/యం.యస్,ఇండియా/అబ్రాడ్ **కాంటాక్టు:** వై.రామకృష్ణ,అడ్వకేట్,ఒంగోలు,సెల్:9885093276.

**8.**కాశ్యపస,వైదీకి,మురికినాడు,ఆలరి సాయిలక్ష్మి,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఇన్ఫోటెక్,రూ.40వేలు,బెంగళూరు,16-6-1989,రాత్రి.10.10,తిరుపతి, విశాఖ-4,5.5",తెలుసు,**కా.వి:** బి.టెక్/యం.టెక్,**కాంటాక్టు:** ఆలరి శివ ప్రసాద్,యం.డి.ఓ,చిత్తూరు,సెల్:9493947942.

**9.**కాశ్యపస,వైదీకి,తెలగాణ్యం,శ్రిష్టి లక్ష్మీమైత్రేయి,బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,బెంగళూరు,30-9-1992,ఉదయం.8.45,ఒంగోలు, విశాఖ-4,5.4",**కా.వి.**సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/సైటిస్టు,**కాంటాక్టు:** యస్. లక్ష్మీకటాక్షం,రిటైర్డ్ లెక్చరర్,ఒంగోలు,సెల్:9441885179.

**10.**హరితస,వైదీకిఇ,తెలగాణ్యులు,వావిలాల లక్ష్మీసాయిప్రియాంక, బి.టెక్,6-11-1990,మధ్యాహ్నం.12.23,అద్దంకి,మృగశిర-3,5.6" **కా.వి:** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/ బ్యాంకు ఉద్యోగి,**కాంటాక్టు:** వి.వి.యస్. యస్.ప్రసాద్,విజయవాడ,సెల్:9848918973.

**11.**భారద్వాజస,వైదీకి,తెలగాణ్యులు,పులుగుండ్ల అనూష,బి.కామ్, యం.బి.ఏ,ఉద్యోగం బెంగుళూరు,21-7-1988,ఉదయం.9.42, నెల్లూరు, చిత్తా-1,5.7",తెలుపు,**కా.వి:** బి.టెక్/సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, **కాంటాక్టు:** పి.సుబ్రహ్మణ్యం,నెల్లూరు,సెల్: 99666514225.

## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను వచ్చే నెలనుంచి ప్రారంభిస్తున్నాము. పత్రిక సంబంధించిన విషయాలు,లేదా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయాలు,బ్రాహ్మణ సంఘాలు ఇతరత్రా సమాచారం కోసం పాఠకులు నేరుగా ప్రశ్నలు పంపవచ్చు.వాటికి సంపాదకులు నేరుగా సమాధాన మిస్తారు.

ప్రశ్న క్లుప్తంగా ఉండాలి.ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.
ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.

***సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వీధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి.కు పంపండి.***

*గమనిక:* ఇక ఈ పేజీలో ప్రతినెలా ఒక్కొక్క జిల్లా వివాహ సమాచారం ప్రచురిస్తాము. గమనించగలరు.

-సంపాదకులు

# ఏప్రిల్ 29వతేదీన హైదరాబాద్‌లో సామహిక ధర్మోపనయనములు

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 29వతేదీన శనివారం ఉద యం.గం॥6.32నిముషాలకు కూకట్‌పల్లి,న్యబాలాజీ నగర్‌లోని బ్రాహ్మణ సమాఖ్య భవనంలో సామూహిక ధర్మోపనయనములు జరుపబడునని సంఘ అధ్యక్ష,కార్యదర్శి,సి.వి.రావు,బి.ఆర్.కె.శివప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. **వివరాలకు:** 9989229271,9866552247లను సంప్రదించవచ్చు.

# జూన్ 4వతేదీన వివాహపరిచయవేదిక

1980కు ముందు పుట్టిన వరులకు,1983తర్వాత పుట్టిన వధువులకు ,అన్ని వయసుల ద్వితీయ / వితంతులు/అంగవికలురకుఈ ప్రత్యేక వివాహపరిచయ వేదికను ఏర్పాటు జరుగుందని వి.యం.ఠాగూర్, పి.రాగోపాల శర్మ,యం.విశ్వంలు తెలిపారు. **వివరాలకు:** 9704090108,94400 93808,924621 8790లను సంప్రదించవచ్చు.ఆగష్టు 15వతేదీన మంగళవారం 21 రాష్ట్రస్థాయి వివాహపరిచయవేదిక కూడా జరుగునని నిర్వాహకులు తెలిపారు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:................................................................................................

పుట్టిన తేది:..........................

నెల:...............................సంవత్సరం:...................................

శాఖ...................................  గోత్రం:...............................

నక్షత్రం:...................................

చదువు:.........................................

ఎత్తు:...................................రంగు:.............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ...................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...............................................................................

..............................................................................................................................

పూర్తి చిరునామా::-.......................................................................................

..............................................................................................................................

ఫోన్:...............................సెల్:...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



\+




= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# పాఠకులకు అద్భుత అవకాశం !

## యజ్ఞోపవీతం

జీవిత సభ్యత్వం పొందండి !
బ్రాహ్మణ అభ్యున్నతికి సహకరించండి !

జీవిత చందా : రూ. 2000/- చెల్లించిన వారి పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటో ప్రచురించబడుతుంది. వారికి యజుర్వేద సంధ్యా వందనం V.C.D. + సంధ్యా వందనం పుస్తకం ఉచితంగా పొందండి. ఈ సదవకాశం మార్చి నెలాఖరు వరకు మాత్రమే.

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595

Yagnopaveetham SBI Online A/c. No. 30186257961 IFS Code : SBIN0012918 కు Cheque / Nett Transfer లో చేయవచ్చు.


# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licensed to Post Without Prepayment No. PMG/KNR/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
March 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. LR/NP/YV/NDL-2/1-4-2017 to 31-12-2019

# అద్భుతం ! ఆశ్చర్యం !! ఆనందం !!!



సాయిబాబా ఆత్మీయ పత్రికైన "సాయిసన్నిధి" పత్రికను తమ గ్రామాల్లోని
బాబా మందిరాల్లో పంచుతామంటే తమ కుటుంబంలోని సమస్యలు తీరడం....
అమ్మాయి/అబ్బాయి వివాహం కుదరడం.... మానసిక శాంతి కలగాలని....
ఆర్థిక సమస్యలు, కుటుంబ ఆస్తి తగాదాలు....
కోర్టు వ్యవహారం ఇంకా ఒకటేమిటి భక్తిశ్రద్ధలతో బాబాను
స్మరించుకొని నా సమస్యతీరితే బాబా మందిరంలో "సాయిసన్నిధి" పత్రికలు
నా శక్త్యానుసారం ఉచితంగా పంచుతామని కోరుకోవడం ఆలశ్యం
బాబా తనపై సమస్య వేసుకుని పరిష్కరించడం జరుగుచున్నది.
ఇది అద్భుతం కాదా ! ఆశ్చర్యం కాదా !!
ఆనందం కాదా మీరే చెప్పండి !!!

బాబా మందిరంలో బాబా ఎదుట నిలచి
తమ కోర్కెలను భక్తి శ్రద్ధలతో చెప్పకొని కోరికలు నెరవేరిన తర్వాతనే
" సాయిసన్నిధి " పత్రికలు బాబా మందిరంలో పంచిన భక్తులు వీరు....

ఇంకెందుకు ఆలశ్యం మీరు కూడా భక్తిశ్రద్ధలతో బాబాను మనసులో
మీ కోర్కెను చెప్పకుని ఆ కోర్కె నెరవేరితే ' సాయిసన్నిధి ' పత్రికలు
మీ శక్త్యానుసారం పంచుతామని మ్రొక్కుకొని మీ సమస్యలను పరిష్కరించుకోండి !

సాయిసన్నిధి ప్రతుల కోసం : **సాయిసన్నిధి,**
బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595, 99124 17906

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458968,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK
Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur